నిష్పాక్షిక వార్తల నిజరూపం

వసంతాల అక్షరోద్యమం

20 YEARS ANNIVERSARY

# నేటిధాత్రి ®

TELUGU DAILY



నేటిధాత్రి TELUGU DAILY

**రిపోర్టర్లు కావలెను**

గత "20 సంవత్సరములు" నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు "ఆంధ్రప్రదేశ్" లోని అని జిల్లాలకు "స్టాఫ్ రిపోర్టర్లు" మరియు "మండల రిపోర్టర్లు" కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు 9908658888 8297779999



గురువారం 18-07-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 91 రూ॥ 6.00




# కమలనాధుడు ఈటెలే

## త్వరలో బిజేపి ప్రకటన

## బీజేపి జాతీయ నాయకత్వం ఈటెల వైపే మొగ్గు.




ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

**హైదరాబాద్,నేధాత్రి:**

బిజేపి రాష్ట్ర శాఖ కొత్త అధ్యక్షుడుగా ఈటెల రాజేందర్ పేరు దాదాపు ఖరారైనట్లే. ఎప్పుడు ఈటెల పేరు ప్రకటిస్తారా? అన్నదే మిగిలి వుంది. గత కొంత కొంత కాలంగా పార్టీలో తీవ్ర తర్జన భర్జనల తర్వాత బిజేపి జాతీయ నాయకత్వం ఈటెల పేరును ఖరారు చేసినట్లు సమాచారం. తెలంగాణ బిజేపి అధ్యక్ష విషయంలో ఈసారి తీవ్రమైన పోటీ ఎదురైంది. 2019 ఎన్నికల దాకా పెద్దగా బిజేపి అధ్యక్ష పదవికి తెలంగాణలో ప్రాదాన్యత లేదు. కాని 2023 ఎన్నికలు వచ్చే సరికి బిజేపి అధ్యక్ష పదవి అన్నది రాజకీయంగా ఒక గొప్ప అవకాశంగా మారింది. రాష్ట్రంలో బిజేపి రోజు రోజుకూ మరింత బలపడడమే అందుకు కారణం. పైగా కేంద్రంలో బిజేపి వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రి మోడీ దేశంలోనే కాదు, ప్రపంచంలోనే బలమైన నాయకుడుగా వున్నాడు. దేశ వ్యాప్తంగా బిజేపి ఎంతో శక్తివంతమైన పార్టీగా అవతరించింది. ప్రపంచంల ఏ పార్టీకి లేనంత కార్యకర్తలు బిజేపికి వున్నారు. సుమారు 14కోట్ల మంది కార్యకర్తలున్న ఏకైక పార్టీగా రికార్డులు సృష్టించింది. అలాంటి పార్టీకి రాష్ట్ర శాఖ అధ్యక్ష పదవి అంటే సామాన్యమైన విషయం కాదు. పైగా భవిష్యత్తులో తెలంగాణలో కూడా అధికారంలోకి వచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్న పార్టీ బిజేపి. అలాంటి పార్టీ అధ్యక్ష పదవికి తీవ్రమైన పోటీ ఎదురైంది. ఈసారి పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన ముఖ్యనేతలందరూ ఈ పదవికి పోటీ పడ్డారు. ముఖ్యంగా నిజామాబాద్ ఎంపి. అరవింద్ తీవ్ర ప్రయత్నం చేశారు. ఇక మెదక్ ఎంపి. రఘునందన్ రావు తీవ్రంగానే కృషి చేశారు. ఎంపి. డికే అరుణ కూడా అధ్యక్షపదవి కోసం పోటీ పడ్డారు. అయితే బిజేపి జాతీయ స్థాయి నాయకత్వం ఈటెల వైపే మొగ్గుచూపినట్టు తెలుస్తోంది. ఇదే సమయంలో ఈటెల కొత్త వ్యక్తి అనే ప్రచారాన్ని కూడా కొంత మంది నేతలు ఉధృతంగా ప్రచారం చేశారు. దాంతో ఈ విషయం జాతీయ స్థాయి నేతలకు చేరింది. ఈ ప్రచారానికి చెక్ పెట్టేలా కేంద్ర నాయకత్వం కూడా స్పష్టనిచ్చి అందరి నోళ్లు మూయించింది. ఈటెల రాజేందర్ కొత్త బిజేపికి కొత్త నాయకుడు కాదని ప్రకటించింది. ఈ విషయాన్ని సాక్ష్యాత్తు కేంద్ర మంత్రి ప్రకటించడంతో అందరి దృష్టి ఈటెల వైపు మళ్లింది.

### ఈటెలే ఈసారి బిజేపి తెలంగాణ అధ్యక్షుడన్న సంకేతాలు పంపినట్లైంది.

ప్రయత్నాలు చేసేవారు కూడా విరమించుకోవచ్చన్న పరోక్ష సంకేతాలు వెళ్లినట్లైంది. దాంతో అందిరలోనూ ఇప్పుడు ఇదే చర్చ జరుగుతోంది. కేంద్ర మంత్రి ఈటెల విషయంలో ఇలాంటి ప్రకటన ఎందుకు చేశారా? అన్న చర్చ కొందరు చేస్తుంటే, ఈటెలే కాబోయే బిజేపి అధ్యక్షుడు అని తేల్చి చెప్పేందుకే కేంద్ర మంత్రి ఈ ప్రకటన చేశారన్నది అర్ధమైంది. అయితే ఇక్కడ కూడా ఈటెల రాజేందర్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇంకా ఎవరి ప్రయత్నం వాళ్లు చేస్తున్నారు. కాని అధిష్టానం ఈటెలను ఖరారు చేసినట్లు డిల్లీ వర్గాలనుంచి సమచారం అందుతోంది. గతంలో రెండు సార్లు ఎంపిగా ఎన్నికైన అరవంద్ మంత్రి పదవి ఆశించారు. కాని కరీంనగర్ ఎంపి. బండి సంజయ్‌ను వరించింది. దాంతో కనీసం అధ్యక్షపదవి అయినా దక్కుతుందనుకున్నారు. కాని సంకేతాలు మరోలా వున్నాయి. బండి సంజయ్ కంటే ముందు బిజేపి అధ్యక్షపదవి మెదక్ ఎంపి. రఘునందన్‌రావు పేరు ప్రముఖంగా వినిపించింది. అయితే అప్పటికి రఘునందర్ రావు ఎమ్మెల్యే కూడా కాలేదు. అయినా అప్పటి అధిష్టానం రఘునందన్‌రావు పేరు పరిగణలోకి తీసుకున్నట్లు అప్పట్లో పెద్దగా వార్తలొచ్చాయి. ఇక రఘునందన్ పేరు ప్రకటించడమే తరువాయి అన్నంతగా 2020లో ప్రచార జరిగింది. కాని అప్పటికే కరీంనగర్ ఎంపిగా ఎన్నికైన బండి సంజయ్ పేరు ప్రకటించడంతో అందరూ ఆశ్చర్యపోయారు. బండి సంజయ్ ఏమిటి? బిజేపి అధ్యక్షుడు ఏమిటి? అన్న చర్చ జోరుగా సాగింది. నవ్విన నాప చేనే పండుతుందన్నట్లు బండి సంజయ్ ఎంతో సమర్ధుడని తేలింది. ఆయన హయాంలో బిజేపి తెలంగాణలో ఎంతో బలపడింది. ఈసారైనా అవకాశం వస్తుందని రఘునందన్ మరోసారి ఆశించారు. కాని ఈసారి కూడా ఆయనకు దక్కదన్న సంకేతాలు అందిన తర్వాత ఆయన కూడా సైలెంట్ అయ్యారు. ఈటెల రాజేందర్‌కు



**చీఫ్ ఎడిటర్**
**కట్టా రాఘవేంద్రరావు**
**9063524196, 9908658888**

ఖరారౌతుందని తెలిసిన తర్వాత ఆయన ప్రయత్నం చేయడం కూడా మానుకున్నారని సమాచారం. తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన నేత ఈటెల. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన నాయకుడు ఈటెల. తెలంగాణ సమాజ చైతన్యం కోసం పాటు పడిన నాయకుడు ఈటెల. తెలంగాణ ఆలోచనా పరుడు ఈటెల. వివేకవంతమైన విజ్ఞానవంతమైన తెలంగాణ సమాజ నిర్మాణం జరగాలని బలంగా కోరుకున్న నాయకుడు ఈటెల. విద్యార్ధి దశ నుంచే తెలంగాణ సమాజ వికాసం కోసం పాటు పడిన నాయకుడు ఈటెల.

### తెలంగాణ అంటే ఈటెలకు వల్లమాలిన అభిమానం.

తెలంగాణలో వున్న అసమానతలు చూసి విద్యార్ధి దశలోనే విద్యార్ధి ఉద్యమాలు , రాజకీయాల వైపు అడుగులు వేశారు. తెలంగాణ విముక్తి కోసం పోరాటం చేశారు. తెలంగాణ ఉద్యమ కారులను ఎంతో మందిని గుండెల్లోపెట్టుకొని చూసుకున్నారు. వారికి ఎలాంటి ఆపదలు వచ్చినా ఆదుకున్నారు. ఉద్యమ సమయంలో పోలీసుల నిర్భంధాలను ఎదుర్కొన్నవారిని రక్షించారు. వారికి అండగా నిలిచారు. కోర్టు కేసుల కోసం కొన్ని లక్షలు ఖర్చు చేశారు. కష్టపడి సంపాదపించిన ఆస్థులను కూడ అమ్మి ఉద్యమాకారులను కాపాడుకున్నారు. ఇప్పుడు గొప్పగా చెప్పుకుంటున్న ఎంతో మంది నాయకులు ఈటెల రాజేందర్ తీర్చిదిద్దిన వాళ్లే. అందుకే ఈటెల రాజేందర్ అజాతశత్రువు. ఆయనను ఏ పార్టీ నాయకులైనా గౌరవిస్తారు. ఈటెలను పల్లెత్తు మాట అనాలంటే ఏ పార్టీ నాయకులు ధైర్యం చేయలేరు. ఎందుకంటే ఆకాశమంత ఎత్తైన ఉద్యమ ప్రస్థానం ఈటెల రాజేందర్‌ది. అందుకే ఆయనంటే తెలంగాణ సమాజానికి ఎంతో గౌరవం. పద్నాలుగేళ్లపాటు కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఎక్కడో లోపం జరుగుతోంది. పార్టీ నిర్మాణం కోసం పనిచేసి వారికి అన్యాయం జరుగుతోందని మొదట గ్రహించిన నాయకుడు ఈటెల. అందుకే బిఆర్‌ఎస్ ఏర్పాటైన తర్వాత గులాబీ జెండాకు నేను కూడా ఓనర్నే అని ప్రకటించిన ధైర్యవంతుడు ఈటెల. ఈ మాటలు కేసిఆర్‌కు నచ్చలేదు.

### ఎన్నటికైనా ఈటెల నుంచి ప్రశ్నను వినల్సివస్తుందని కేసిఆర్ భయపడ్డాడు.

తెలంగాణ సమాజ జాగృతిలో ఎక్కడో లోపం జరుగుతోందని గ్రహించిన ఈటెల పరిగే ఎరుకుంటే ప్రగతి కాదనడం కేసిఆర్ అసలు మింగుడు పడలేదు. ఎక్కడ లోపం జరుగుతుందో తెలుసుకొని సరిదిద్దాల్సిన సమయంలో ఈటెలనుంచి సూచనలు, సలహాలు తీసుకోవాల్సిన తరుణంలో ఈటెలను పార్టీ నుంచి తరిమేయాలని చూశారు. ఈటెల మీద నిందలు మోపారు. పార్టీ నుంచి గెంటేశారు. ఒక ఉద్యమ కారుడికి, తెలంగాణ త్యాగధనుడు ఈటెలకు జరిగిన పరాభవం తెలంగాణ సమాజమే మెచ్చలేదు. కేసిఆర్ నిర్ణయాన్ని స్వాగతించలేదు. కేసిఆర్ అహం ఆనాడే అణచాలని తెలంగాణ సమాజం నిర్ణయించింది. తెలంగాణ సమాజం ఈటెల వైపు నిలిచింది. హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఈటెలను తెలంగాణ సమాజం గుండెల్లో పెట్టుకున్నది. ఆయనను మళ్లీ గెలిపించుకున్నది. బిఆర్‌ఎస్ నిందలు నీటి రాతలని తెలంగాణ ప్రజలకు తెలుసు. అడుగడుగునా అడ్డంకులు సృష్టించాలని కేసిఆర్ చూశారు. ఆస్థులను ఆగం చేయాలని చూశాడు. కాని తెలంగాణ ప్రజల గుండెల్లో వున్న ఈటెల స్థానాన్ని కదిలించలేకపోయాడు. ఒక్క ఎన్నిసారి ఈటెల రాజేందర్ ఓడిపోవచ్చు. కాని ఆయన నాయకుడిగా ఎప్పుడూ ఓడిపోడు. పార్లమెంటు ఎన్నికల మల్కాజిరి నుంచి పోటీ చేసి గెలిచాడు. ఈటెల ప్రస్థానం మళ్లీ మొదలైంది. ఇక్కడి నుంచి మళ్లీ విజయాల ప్రస్తానం పరుగందుకున్నది. బిఆర్‌ఎస్ లో వుంటే జీవితంలో ఆ పార్టీకి అధ్యక్షుడయ్యే అవకాశం వచ్చేది కాదు. ఆ పార్టీ లో ముఖ్యమంత్రి అయ్యేందుకు అవకాశమే లేదు. కాని జాతీయ పార్టీ బిజేపిలో ఈటెల లాంటి ఎంత మంది నాయకులు కాగలరు. ఆ పార్టీని ఏలగలరు. ఆ అదృష్టం ఇప్పుడు ఈటెలను వరించనున్నది. భవిష్యత్తులో తెలంగాణ సిఎం. కూడా అయ్యేందుకు మార్గం పడనుంది.

- ఉద్యమ నేపథ్యమే కలిసొచ్చిన అంశం.
- వివాద రహితుడుగా గుర్తింపు.
- మృదు స్వభావిగా అందరి మన్ననలు.
- జాతీయ అంశాల మీద అవగాహన వున్న నాయకుడు.
- అందరనీ కలుపుకుపోయే స్వభావం.
- విద్యార్థి, నిరుద్యోగులతో ఈటెలకు సత్సంబంధాలు.
- ఉద్యమకారులు గౌరవించే నాయకుడు.
- అన్ని వర్గాలలో అభిమానులున్నారు.
- కులాలకతీతంగా అభిమానించే వారున్నారు.
- జాతీయ స్థాయిలో బిజేపికి ఉత్తరాదిన గడ్డు పరిస్థితులు.
- దక్షణాదిన సార్వజనీన సమస్యలు.
- కేవలం హిందుత్వ ఎజెండాతో బైటపడే అవకాశం లేదు.
- కాంగ్రెస్ ను, బిఆర్‌ఎస్‌ను ఏక కాలంలో ఎదుర్కోవడం ఇతర నాయకుల వల్ల కాదు.
- ఈటెల సమకాలీన అంశాలపై లోతైన విశ్లేషణ చేయగలడు.
- మీడియా కూడా ఈటెలపై ఫోకస్ వుంటుంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నేటిధాత్రి TELUGU DAILY

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

Thuersday 18-7-2024 Page :10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 88 Rs 6.00








- Pavankalyan is more dangerous than Jangan for TDP
- Chief Minister post is final goal for Pavan Kalyan
- If Pavan gain strength before next elections it will become loss for TDP
- Friendship with pavan remain for short period
- Alliance politics no longer continues

# TDP Will Fell In Utter Confusion With Pavan Kalyan



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- The rashness of Pavan creates troubles to TDP
- Pavan moving towards self decisions
- Flutter created by followers becoming blessings to Pavankalyan
- He is waiting for time
- Even though giving importance to Chandrababu, he wanted to stabilise his existence
- Inspiration is only his strength
- Followers support main cause for his steadiness
- There may not be key role for Pavan in development
- If TDP keeps him aside, he may repulse
- In politics there is no place for continuous friendship

HYDERABAD,NETIDHATHRI:

In alliance politics we can't expect stability in the friendship between parties. In general political parties make alliance with the aim of achieving power. If lost the elections politics will remain in different. When the alliance group gain the power, then starts the politics of supremacy. Each party in alliance group tries to argue that it is the main cause for the victory in elections. Then starts tussle in between the parties. This is the natural phenomenon in the politics everywhere in the world. When we are unable to walk, generally we take support of a stick. When the necessity of the stick is over, then we will simply through it out. The same formula is being followed in the politics. There is no permanent friendship in politics. As per the time to time changing politics the opinions among the parties also changes. Every party has its own goal. Like that Pavan Kalyan also has his own goal in politics. Now his strong intention is to become Chief Minister. With this aim he formed Janasena party. He has strong passion to become Chief Minister which his brother Chiranjeevi unable to get success. In 2014 elections Jansena not contested the elections. Then everybody ridiculed it for not fighting the elections.

**In 2019 Pavan lost the election**

From the beginning he didn't not shown indifference towards politics. Being continued his acting profession, he was indulged in politics. That means he managed these two in parallel way. Now he wants to indulge totally in politics. He revealed so many times that he has not cast feeling. When he was defeated in 2019 elections, he clearly understood the strength of his own cast. Understanding the fact that there is no use of treating all his own people and began to raise his cast card. This time he emerged victories. The leader who got victory on cast card may become as undisputed leader. Even though Telugudesam party shows itself as pro BC and SC/ST people, the fact is that it belongs to 'Kamma' cast. Even YSRCP also treats itself as BC, minority and SC/ST party, it also belong to 'Reddy' community. Looking, Pavan might convince with this fact and the brand of 'Kapu' only becomes a strong weapon for him to contest the elections. With this powerful weapon he wants to play politics. Is this way of thinking is correct or not remains a big question. Now Janasena is doing its politics with the alliance with TDP. If it continues like this, it is not at all useful for him to reach the goal of Chief Minister. Individual growth is most essential for him to attain the goal. If in future if this alliance group again come to power, when age factor remains great hurdle for Chandrababu, all TDP leaders won't accept Pavan Kalyan as Chief Minister. This is the fact that everybody is accepting.

**Pavan Kalyan won't accept Lokesh as Chief Minister**

Within this one year period unexpected things may occur. In politics and business alliance looks like very favourable. It continues in smooth for some time. When sharing the profits, problem arises. Someone will interfere in between them and spoils the friendship in between those parties which ultimately turns these two parties' bitter rivalries. This is the common thing that every where happens. In politics their present not only differences but also conjectures also. For others smiles appear on outside but every party leader has surmise on other. Real work got undermined and suspicious increased. At the same time self respect comes out and every time churns out different opinions. These disputes continue till split occur between the parties. In order to overcome these misunderstandings Chandrababu and Pavan Kalyan must be very careful. This is not friendship, only political alliance. That too made in between them on political grounds. This always demands for domination. At first this friendship continues in smooth. When the time passes on gradually misunderstandings get starts and which causes for sleepless nights. Those who are in power never want to come down. They know well that power is not permanent. Still they always struggle to continue in the power. Two swords never fit in one sheath. Pavan movements always in speed and if he get possession nobody knows how will be his behaviour. Chandrababu movements are very slow. He takes decision after prolonged delay. He always takes a decision after thinking over it for one or two times.

**Pavan Kalyan is different**

Chandrababu and Pavan Kalyan both are different in characters. Pavan is very speed in nature and always tries to implement an issue without coming to proper decision. In politics nothing is possible on the spot. Speedy decisions always turn boomerang. On every issue thinking one or two times is necessary and consulting others is most essential. Collective decisions will give fruitful results. Those decisions made in hurry create lot of unexpected problems. Due to lack of experience Pavan always wants move his steps with very speed. This speed is not always works in politics. Till now one stage of political life completed. Now pavan entered in second stage which can be said it as gaining power. When he was in opposition whatever he speaks it won't create much flutter. Even some confusion caused it remains for small time and people automatically forget them. When he came to power that attitude will have its impact on administration. If it is negative impact that will directly affect the people. If people feel suffering with the decision taken by the government without assessing the pros and corns on a particular issue, it creates negative vibrations on the government. So we have to wait how Pavan Kalyan transforms and develop as true leader. For any person or leader experiences makes them perfect. Likewise it may possible for Pavan Kalyan to transform himself as powerful and charismatic leader. This may not take long time for him. In the coming years, Janasena must grow to a stage of challenging YSRCP. At the same time present Chandrababu style of function also decide the fate of Jansena. Pavan Kalyan knows this well. In the coming five years if people satisfy with the administration of Chandrababu, automatically Pavan Kalyan goes behind the screen. If Chandrababu administration is like snail walk, dissatisfaction automatically grows among the people. Then the Janasena followers will begin their pressure on Pavan Kalyan to quit the alliance. So if you think in any angle the possibility of loss will be on Janasena. In this juncture Pavan has to grow himself as strong leader who can fill the gap of Telugudesam or YSRCP. If he wants to remain in opposition, then he has to face same situation when YSRCP was in power. In these elections he stood in support of Chandrababu, but he has his own plans for this development. When Pavan feels that he and his party are going to face disastrous situation, then he will try to uplift the party. At that stage we can see his real political game. Any where if we wait for one year a clear picture will come out on the future of the alliance.

Scan QR to hear and read this news in our Netidhathri

నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY






గురువారం 18-07-2024 పేజీలు :10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 91 రూ॥ 6.00


# రైతురుణమాఫీపై 20 ఏళ్లు చెప్పుకోవాలి

- రుణమాఫీపై రైతులకు తీరనున్న బెంగ
- నేడు బ్యాంక్ ఖాతాల్లో పడనున్న నగదు
- లక్ష వరకు నేటి సాయంత్రానికి జమ
- బ్యాంకర్లకు ఆదేశాలు ఇచ్చిన ప్రభుత్వం

- రైతుల ఆత్మహత్య నివారణకే హామీల అమలు
- రాహుల్ హామీ ఇస్తే..అమలు అవుతుందన్నదే లక్ష్యం
- మోడీ లాగా హామీలను విస్మరించే ప్రసక్తి లేదు
- దేశమంతా చర్చించుకునేలా రుణమాఫీపై సంబరాలు
- వీడియో కాన్ఫరున్స్ ద్వారా పాల్గొంటానన్న సిఎం రేవంత్
- ప్రజాభవన్ సమావేశంలో సీఎం రేవంత్ ఉద్ఘాటన



**హైదరాబాద్,నేటిధాత్రి:**
రైతు రుణమాఫీ అమలుకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు కీలక సూచన చేశారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్ల గురించి ఇప్పటికీ చెప్పుకుంటూ ఉన్నామని గుర్తుచేశారు. రేపు రైతు రుణమాఫీ గురించి 20 సంవత్సరాలు చెప్పుకోవాలని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

రైతులు ఆత్మహత్య చేసుకోవద్దని చెప్పడానికే రూ. 2 లక్షల రుణ మాఫీని అమలు చేస్తున్నామని వివరించారు. గురువారం సాయంత్రం 4 గంటలకు తాను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదికలకు కనెక్ట్ అవుతానని చెప్పారు. రైతు వేదికలో రైతులంతా సమావేశం కావాలని, ఇది రాహుల్ గాంధీ చెప్పారని చెప్పండని కాంగ్రెస్ కేడర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని చెప్పారు. తన జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అని అన్నారు. గురువారం సాయంత్రం 4గంటలకు రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు మాఫీ చేస్తున్నామని ప్రకటించారు. రూ. 7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్తాయని అన్నారు. నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తామని వివరించారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమేనని తెలిపారు. టీపీసీసీ కార్యవర్గ సమావేశం బుధవారం ప్రజా భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, సీతక్క తదితరులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్,

10 లో

## తెలుగులో రుణమాఫీ మార్గదర్శకాలు

### అభినందించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య



**హైదరాబాద్,నేటిధాత్రి:**
రుణమాఫీ మార్గదర్శకాలకు సంబంధించిన జీవోను తెలంగాణ ప్రభుత్వం తెలుగులో ఇవ్వడం అభినందనీయమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ ట్వీట్ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు తొలిసారి తెలుగులో జారీ చేయడం చాలా సంతోషకరం. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉత్తర్వులు సహా పరిపాలనకు సంబంధించిన అంశాలు తెలుగులో జారీ చేయాలని నేను ఎప్పటి నుంచో సూచిస్తున్నా. ప్రజల కోసమే పరిపా లన అయినప్పుడు వారికి సులువుగా అర్థ మయ్యే భాషలోనే ప్రభుత్వ ఉత్తర్వులు, పరిపాలనకు సంబంధించిన ఇతర సమా చారం ఉండాలి. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇకనుంచి అన్ని ఉత్తర్వులను, సమాచారాన్ని పూర్తిగా తెలుగులోనే అందించాలని ఆకాంక్షిస్తున్నా' అని వెంకయ్య నాయుడు పోస్ట్?చేశారు. తొలిసారి తెలుగులో జీవో ఇవ్వడం తెలుగువాళ్లందరికీ ఆనందకరమని ప్రముఖ కవి -ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. 'తెలుగు కవులు, రచయితలు, భాషాభి.మానులు ఎప్పటి నుంచో కోరుకుంటున్న 'తెలుగు జీవో' ఇప్పుడు వచ్చింది ఇప్పటికి ఇది ఒక చరిత్ర. తెలంగాణ ప్రభుత్వ భాషాభిమనం లోకానికి ప్రకటితమైందని అన్నారు.



## రేషన్ కార్డులు లేని ఆరు లక్షల కుటుంబాలకూ మాఫీ

- ఆగస్టు దాటకుండానే రెండు లక్షల రుణమాఫీ పూర్తి
- ఇచ్చిన హామీ మేరకు ఆగస్ట్ 15 లోగా రుణమాఫీ ప్రక్రియ పూర్తి
- రూపాయి..రూపాయి పోగుచేసి రుణమాఫీ అమలు చేస్తున్నాం
- 7లక్షల కోట్ల అప్పునెత్తిన పెట్టినా... హామీల అమలుకు కృషి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

10 లో



## రైతుకు అండగా నిలవాలనే రుణమాఫీ

- వ్యవసాయం బలోపేతం చేసేందుకే నిర్ణయం
- రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రైతు దేశానికి వెన్నెముక అని.. ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ధృడ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థిక

10 లో




## కారు-కండువా

కాకతాళీయంగా మారినా,కావాలనే మార్చిన బీఆర్ఎస్ కన్నా టీఆర్ఎస్ కండువానే బాగుంది,చూసిన కార్యకర్తలకు ముచ్చటేసింది, మీడియాలో వార్తయ్యింది, మళ్ళీ టిఆర్ఎస్‌గా మారడానికి సంకేతమా, పార్టీ శ్రేణులలో డిమాండ్ జోరందుకోనుందా, ఉద్యమ కాలం నాటి ఊపుకు కారు సిద్ధం కానున్నదా! త్వరలో మీ "నేటిధాత్రి"లో ఎక్స్‌క్లూజివ్.!



## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని పరామర్శించిన కేటీఆర్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉందని వాకబు చేశారు. కాగా, గత కొన్ని రోజులుగా సుధీర్ రెడ్డి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైదరాబాద్ ఏఐజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని బుధవారం కేటీఆర్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిష్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్, సుధీర్ రెడ్డి సతీమణి కమల తదితరులు ఉన్నారు.

## మేడిగడ్డకు భారీగా వరదనీరు చేరిక



- సరస్వతీ బ్యారేజీలో నిలిచిపోయిన సెస్మిక్ పరీక్షలు
- ఓపి గనుల్లో నీరు చేరడంతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

**జయశంకర్ భూపాలపల్లి,నేటిధాత్రి:**
కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం సరస్వతీ బ్యారేజీలో సెస్మిక్ పరీక్షలకు వర్షం కారణంగా తాత్కాలిక అంతరాయం ఏర్పడింది. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో నిపుణులు బ్యారేజ్ టెస్టులు నిలిపివేశారు. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కు వరద ఉధృతి క్రమక్రమంగా పెరుగుతుంది. గత రెండు రోజుల నుండి ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి, ప్రాణహిత నదులలోకి వరద నీరు చేరి ప్రవహిస్తుంది. దీంతో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ వద్ద 49వేల 500 క్యుసెక్కుల వరద వస్తుండగా బ్యారేజ్ లోని 85 గేట్లన్ని పూర్తిగా ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లుగా ఇరిగేషన్ అధికారులు దిగువకు తరలిస్తున్నారు. ఎగువన ఉన్న కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత నదుల నీటిమట్టం 5.40 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తుంది. మానేరు నుంచి 4 వేల క్యూసెక్కుల వరద రావడంతో పనులకు ఆటంకం కలిగింది. బ్యారేజీకి ఎగువ, దిగువన 44 జియో ఫిజికల్, సెస్మిక్ పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా, మరో 9 పరీక్షలు పెండింగ్లో ఉన్నట్లు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో సింగరేణి ఉపరితల బొగ్గు గనుల్లో భారీగా నీరు, మట్టి చేరి ఉత్పత్తికి అంతరాయం కలిగినట్లు అధికారులు తెలిపారు. భూపాలపల్లి ఓసీ-2, 3 గనుల్లో 6 వేల టన్నులు, తాడిచర్ల ఓసీలో 4 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగిందని, దాదాపు సింగరేణికి రూ. కోటి వరకు నష్టం వాటిల్లిందని వారు తెలిపారు. కాగా, వర్షాలు తగ్గుము ఖం పట్టిన వెంటనే పనులు ప్రారంభిస్తామని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు భారీ వర్షం నేపథ్యంలో అన్నారం (సరస్వతి) బరాజ్ అప్ స్ట్రీమ్‌లో చేపట్టిన రెండో దశ జియో ఫిజికల్ పరీక్షలు బుధవారం నిలిచిపోయాయి. 29, 30వ గేట్ వద్ద పుణె నుంచి వచ్చిన సీడబ్ల్యూపీఆర్ఎస్ రెండో బృందం వారం రోజులుగా బోర్ వెల్ వేస్తూ పరీక్షలు నిర్వహిస్తున్నారు. వాన తగ్గుముఖం పట్టిన తర్వాత మళ్లీ పరీక్షలు చేపడతామని ఇంజినీర్లు తెలిపారు.

## సమ్మక్క బరాజ్ వద్ద పెరుగుతున్న గోదావరి

**కన్నాయిగూడెం,నేటిధాత్రి:**
ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది . బుధవారం ఎగువ నుంచి 86,630 క్యూసెక్కుల వరద వస్తుండటంతో నీటిమట్టం 74.50 మీటర్ల ఎత్తుకు చేరుకున్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బరాజ్‌లోని 52 గేట్లను ఎత్తి 86,047 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. కాగా, ఎగువన ఉన్న దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులోని ఫేస్ 3లో ఉన్న రెండు మోటర్లతో రోజుకు 583 క్యూసెక్కుల నీటిని భీం ఘనపురం రిజర్వాయర్‌లోకి పంపింగ్ చేస్తున్నట్లు డీఈ శరత్, ఏఈఈ సాయిరాం తెలిపారు.



## రైతులకు నష్టం జరిగితే బీఆర్ఎస్ ఊరుకోదు

### ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

**మహబూబాబాద్ ,నేటిధాత్రి:**
కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో రైతులకు నష్టం

10 లో



## పార్టీ మారిన వారిని మాజీలు చేసే వరకు నిద్రపోము

- అవసరమైతే సుప్రీం కోర్టుకు వెల్లి కొట్లాడుతాం
- రాజశేఖర్ రెడ్డి కూడా టిఆర్ఎస్ ఖాళీ అన్నాడు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**సంగారెడ్డి,నేటిధాత్రి:**
పార్టీ మారిన ఎమ్మెల్యేలను మాజీలు చేసే వరకు నిద్రపోమని బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్

10 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం

## సాంబమూర్తి దేవాలయంలో తొలి ఏకాదశి పూజలు

**నేటిధాత్రి, మొగుళ్ళపల్లి:** మండల కేంద్రంలోని సాంబమూర్తి దేవాలయం ఆలయ ప్రాంగణంలో బుధవారం తొలి ఏకాదశి పండుగ సందర్భంగా తెల్లవారుజామున వివిధ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు



# రైతులకు మాట ఇచ్చాం నెరవేరుస్తాం

- ♦తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారికి, వ్యవసాయ శాఖ మంత్రికి తెలంగాణ రైతుల తరపున ధన్యవాదాలు.
- ♦త్వరలోనే రైతులకు రుణమాఫీ.
- ♦రుణమాఫీ పై ప్రతిపక్షాలు చేస్తున్న వాక్యాలు అర్థరహితం.
- ♦రేషన్ కార్డుంటేనే రైతు రుణ మాఫీ వర్తిస్తుందని జరుగుతున్న ప్రచారం సరైనది కాదు.
- ♦మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్.



**కొల్చారం, (మెదక్) నేటిధాత్రి:** రుణమాఫీ పై ప్రతిపక్షాలు చేస్తున్న వాక్యాలపై మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ ప్రెస్ నోట్ విడుదల చేసారు. రుణ మాఫీకి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఒక యూనిట్గా పరిగణిస్తుంది. అర్హులైన రైతు కుటుంబాల ందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుంది. ఈ విషయంలో అనుమానాలు,అపోహలకు తావు లేదు. గతంతో పోలిస్తే కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అదనపు నిబంధనలేమీ విధించలేదు. ఒక్కో రైతు కుటుంబం యూనిట్గా రుణమాఫీ వర్తిస్తున్నందున, ఆ కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డుల డేటాబేస్ ను ప్రభుత్వం వినియోగిస్తుంది గతంలో 2014, 2018లో లక్ష రూపాయల రుణ మాఫీకి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన నిబంధనలనే కొత్త ప్రభుత్వం కూడా పాటించింది..గత ప్రభుత్వం మభ్యపెట్టినట్లుగా దాచిపెట్టినట్లుగా కాకుండా,అందరికీ అర్థమయ్యేలా రుణమాఫీ విధి విధానాల ఉత్తర్వులను జారీ చేసింది. గత ప్రభుత్వం 2020 మార్చి 17న జారీ చేసిన రైతుల రుణ మాఫీ జీవోలోనూ ఇదే విషయాన్ని ప్రస్తావించింది. అప్పటి జీవో నెం. 148లోని సెక్షన్ (బి) ఆరో నిబంధనలో అందుబాటులో ఉన్న డేటా బేస్ ఆధారంగా రైతుల కుటుంబాన్ని నిర్ధారించటంతో పాటు, ఒకటికి మించి లోన్లు తీసుకున్న వారిని గుర్తించి బ్యాంకులు ఇచ్చిన జాబితా తుది పరిశీలన జరుగుతుంది అని స్పష్టంగా ప్రస్తావించింది. కుటుంబాలను నిర్ధారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర అప్పుడైనా ఇప్పుడైనా రేషన్ కార్డుల డేటాబేస్ తప్ప మరొకటి అందుబాటులో లేదు.ఆ విషయాన్ని గత ప్రభుత్వం దాచిపెట్టి ప్రజలను మభ్యపెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ విషయాన్ని కూడా ప్రజలకు తెలియజేసేలా పారదర్శకతను పాటించింది. అంత మాత్రాన రేషన్ కార్డుంటేనే రైతులకు రుణ మాఫీ వర్తిస్తుందని జరుగుతున్న ప్రచారం సరైనది కాదు. రుణమాఫీకి రైతుకుటుంబం యూనిట్ గా పరిగణిస్తున్నందున ఆ కుటుంబాన్ని నిర్ణయించడానికి మాత్రమే రేషన్ కార్డు ప్రామాణికంగా ఉంటుందని రైతులందరూ గుర్తించాలి. రాష్ట్రంలో ప్రస్తుతం 89.96 లక్షల రేషన్ కార్డులున్నాయి. ఈసారి రుణమాఫీ పథకం దాదాపు 30 లక్షల మంది రైతులకు వర్తిస్తుందని వ్యవసాయ శాఖ ఇప్పటికే బ్యాంకులు ఇచ్చిన డేటా ఆధారంగా అంచనా వేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం దేశమందరి దృష్టిని ఆకర్షించేలా భారీ మొత్తం ఈ పథకానికి రూ.31 వేల కోట్ల నిధులు కేటాయించింది.దీంతో రాష్ట్రంలో దాదాపు 30 లక్షల రైతు కుటుంబాలు రుణ విముక్తి పొందుతాయి. రేషన్ కార్డు లేని అర్హులైన రైతు కుటుంబాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అలాంటి రైతులెవరైనా ఉంటే.. వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆన్లైన్ పోర్టల్ ద్వారా లేదా మండల స్థాయిలోఏర్పాటు చేసే హెల్ప్ లైన్ సెంటర్లలో ఫిర్యాదు చేయాలి. 30 రోజుల్లో అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి అర్హులైతే రుణమాఫీ అందిస్తారు. ఈ ప్రభుత్వం ప్రతి ఒక్కరి ఫిర్యాదును పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంది.. గత ప్రభుత్వం కటాఫ్ తీసుకున్న 12 డిసెంబర్ 2018 నుండి తీసుకున్న పంట రుణాలన్నింటినీ ప్రభుత్వం ఈసారి రైతు రుణమాఫీ పథకం పరిధిలోకి తెచ్చింది. అంతకు ముందు తీసుకున్న రుణాలకు కూడా వర్తింపజేయాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్లు అర్ధరహితమైనవి. పీఎం కిసాన్ పథకం నిబంధనలతో రాష్ట్రంలోని రైతుల్లో ఎక్కువ మంది రుణమాఫీ అర్హత కోల్పోతారనే ప్రచారంలోనూ వీసమెత్తు నిజం లేదు. నిజానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం కిసాన్) పథకం వ్యవసాయమే ఆధారంగా జీవించే అర్హులైన రైతులకు వర్తిస్తుంది. కేవలం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, జడ్పీ చైర్మన్లు,రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు, కేంద్ర రాష్ట్ర ఉద్యోగులు, రూ. 10 వేలకు మించి పెన్షన్ అందుకునే రిటైర్డ్ ఉద్యోగులు, అధిక ఆదాయం ఉండి ఐటి పన్ను కట్టేవారు మాత్రమే పీఎం కిసాన్ పథకం నుంచి కేంద్ర ప్రభుత్వం మినహాయించింది. పీఎం కిసాన్ మినహాయింపులను రాష్ట్ర ప్రభుత్వం వద్ద డేటా లభ్యంగా ఉన్నంత వరకు ఆచరణాత్మకంగా అమలు చేస్తుందని తాజా రుణమాఫీ పథకం నిబంధనల్లో ఉంది. వాస్తవానికి ఇప్పటివరకు ప్రభుత్వం వద్ద ప్రభుత్వ ఉద్యోగుల డేటా తప్ప మిగతావేవీ అందుబాటులో లేవు. దీంతో సీఎం కిసాన్ నిబంధనలతో అర్హులైన రైతులెవరూ ఈ రుణమాఫీకి దూరం అయ్యే పరిస్థితి లేనే లేదు. గతంలో పదేండ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేసింది. పదేండ్లలో రెండుసార్లు కలిపినా కేవలం రూ. 28 వేల కోట్లు రుణమాఫీ చేసింది. 2014లో రూ.16 వేల కోట్లు మాఫీ చేసింది. 2018లో దాదాపు రూ.12 వేల కోట్లు మాఫీ చేసింది. 2014 నుంచి 2018 వరకు విడతల వారీగా నాలుగేండ్లు రైతుల ఓట్లు గుర్తుకు వచ్చినప్పుడు దఫదఫాలుగా రుణమాఫీ నిధులు ఖాతాల్లో వేసింది.దీంతో రైతులపై వడ్డీ భారంతో పాటు కొత్త రుణాలు తీసుకోలేక ఇబ్బందులు పడ్డారు. 2018లో రెండోసారి లక్ష రూపాయల రుణమాఫీ ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 ఎన్నికల ఏడాది వచ్చేంతవరకు రుణమాఫీ చేయకుండా మోసం చేసింది. చివరకు రూ.8579 కోట్లు రైతులకు చెల్లించకుండా ఎగ్గొట్టింది. దాదాపు 12 లక్షల మంది రైతులను మోసం చేసింది.ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు కిష్టారెడ్డి, తూప్రాన్ మండల్ బీసీ సెల్ అధ్యక్షులు సత్యనారాయణ, తూప్రాన్ మండల్ ఆర్ఎంపి %ు% పి ఎం పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అప్సర్ బాయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గరిగే నర్సింగరావు,జక్కన్న గారి దామోదర్ రెడ్డి, నర్సంపల్లి జింక మల్లేశం, లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరి నాట్లకు బీహార్ మగ కూలీలు

- ▶▶ఉపాది పొందుతున్న దళారులు
- ▶▶వర్షాలు లేక మందకొడిగా సాగుతున్న వరి నాట్లు
- ▶▶మగ కూలీలతోనే తొందరగా పనులవుతాయంటున్న రైతులు



**కొల్చారం, (మెదక్) నేటిధాత్రి:** వ్యవసాయ పనుల్లో మహిళల అవసరం చాలా ఉంటుంది.ప్రతి పంట సాగుకురైతులు మహిళా కూలీలను వెతుకుతుంటారు. కేవలం మగ రైతులు పొలాలను దున్నడం వరకే పరిమితం కాగా విత్తనాలు వేయడం మొదలుకొని కలుపుతీయడం, ఎరువులు వేయడం పంటకోయడం, నాట్లు వేయడం వరకు అన్ని పనుల్లో మహిళా కూలీల పాత్ర కీలకంగా ఉంటుంది. అయితే యాంత్రిక పనిముట్లు రావడం, మగ కూలీల రంగ ప్రవేశంతో ఆడ కూలీల ఆడ కూలీల అవసరం క్రమేణా తగ్గుముఖం పడుతోంది. ఎడ్ల నాగళ్లతో దున్నడం కనుమరుగైంది. ఎక్కడ చూసినా దున్నకాలకు ట్రాక్టర్లను ఉపయోస్తున్నారు. నాట్లకు మగ కూలీలను,కలుపు తీయడానికి ఆడ కూలీలను, వరికోతలకైతే హార్వెస్టర్లను రైతులు ఉపయోగిస్తున్నారు. వ్యవసాయ సాగులో ఏయేటి కాయేడు మహిళా కూలీల స్థానంలో మగ కూలీల ఉపయోగం పెరిగిపోతోంది. వరినాట్లు వేయడానికి ఇతర రాష్ట్రాలకు చెందిన మగ కూలీలను వాడుతున్నారు. మహిళలు వేసే వరినాట్లను ఇపుడు మగ కూలీలు వేస్తున్నారు. తొందరగా వరినాట్లు పూటికవడానికి ఎక్కువగా రైతులంతా ఇతర రాష్ట్రాలకు చెందిన మగ కూలులతోనే వరినాట్లు వేయించుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. కొల్చారం మండలంలో గత ఐదారేళ్ళ నుంచి వరినాట్ల కొరకు మగ కూలీలను వాడుతున్నారు. ఇది కొందరు దళారులకు సీజన్ వారీగా జీవనోపాధిని అందిస్తోంది. కొందరు వ్యక్తులు వరికోత మిషన్లను కిరాయకు నడపడంతో పాటు వరినాట్లకూ మగ కూలీలను సప్లై చేస్తున్నారు. బీహార్,ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలా నుంచి మగ కూలీలను తీసుకువస్తున్నారు. ఎకరం పొలం నాటు వేస్తే 4వేల నుంచి 4300 రూపాయల వరకు రైతు దగ్గర తీసుకొని లేబర్లను పొలాల దగ్గరకు పంపిస్తుంటారు. అందులో నుంచి ఎకరానికి వెయ్యి రూపాయల కమిషన్ తీసుకొని కూలీలకు మిగతా డబ్బులు ఇస్తున్నారు. పది నుంచి పదిహేను మంది మగ కూలీలు నాటేసే పనులు చేపడతారు. ఒక్కరోజులో వారు మూడు నుంచి నాలుగు ఎకరాల వరకు వరి నాట్లు వేస్తూ మంచి గిట్టుబాటు కూలీ డబ్బులను పొందగలుగుతున్నారు. వారివల్ల దళారులు కూడా మంచి కమిషన్ ను పొందుతున్నారు. ఆడ కూలీలైతే ఎకరానికి ఐదు వేలు అడుగుతున్నారని, మగ కూలీలతో తక్కువ ఖర్చు, తొందరగా పనులు పూర్తి అవుతుండడంతో రైతులు మగ కూలీలతోనే నాట్లు వేయించడానికి ఇష్ట పడుతున్నారు. ఇది మంచి గిట్టుబాటు కమిషన్ లాభసాటి దందాగా కనిపించడంతో గ్రామాల్లో చాలామంది లేబర్ కాంట్రాక్టర్ల అవతార మెత్తు తున్నారు. కొల్చారం మండలంలోని రంగంపేట్ , సంగాయిపేట్, చిన్న ఘనాపూర్, తదితర గ్రామాల్లో చాల మంది లేబర్ కాంట్రాక్టర్ అవతారమెత్తి మగ కూలీల ద్వారా సీజనల్ ఉపాధిని పొందగలుగు తున్నారు. ప్రస్తుత వానాకాలం సీజన్ లో వరి నాట్ల సమయంలో రాష్టేతర మగ కూలీలకు డిమాండ్ పెరిగింది. బోరు బావుల దగ్గర వరినాట్లు ఊపందుకుంటున్నాయి. వర్షాధారం పై ఆశలు పెట్టుకొని వరి తూకాలు పోసుకున్న రైతులకు వర్షాలు పడక పోవడం, తూకాలు నాటుకు రావడంతో రైతుల్లో ఆందోళన కలుగుతోంది. వర్షాభావం వల్ల వరినాట్లు ఆలస్యంగా పడుతున్నాయి. వర్షాలపై ఆశలు పెట్టుకున్న రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది.



## సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేశారు వైర్ల కనెక్షన్ ఇవ్వలేదు బండారు

**వనపర్తి, నేటిధాత్రి:**
వనపర్తి పట్టణంలో 15వ వార్డులో ఓల్డ్ యూకో బ్యాంక్ దగ్గర విద్యుత్ శాఖ అధికారులు సిమెంటు స్తంభాలు ఏర్పాటు చేయించారని ఇనుప స్తంభాల నుండి సిమెంట్ స్తంభాలకు వైర్లు మార్చక పోవడంతో ప్రమాదం జేరిగే అవకాశం ఉందని 15వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ సెల్ 9949814469 ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు . ఇనుప స్తంభాలు తుప్పు పట్టి కూలడానికి సిద్ధంగా ఉన్నాయని కూలినచో పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని అన్నారు . ఈ రోడ్డు వెంబడి ద్విచక్ర వాహనాలు భారీ వాహనాలు ప్రజల నడక దారి రద్దీ ఎక్కువగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు ఇక్కడ వ్యాపార కిరాణం బట్టలు ఐరన్ అల్లమ్ ఉల్లిపాయల షాపు లు ఉన్నాయి ని ప్రజలు వస్తుంటా రాని అయిన తెలిపారు . జిల్లా కలెక్టర్ విద్యుత్ శాఖ ఎస్సీ స్పందించి చర్యలు తీసుకొని తుప్పు పట్టిన ఇనుప స్తంభాల నుండి వైర్లను సిమెంటు స్తంభాలకు మార్పించాలని ఆయన కోరారు లేనిచో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజావాణి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రజావాణి 15 వ వార్డు ప్రజల తరపున ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు



# నేడు ఎంబీసీ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన జరిపేది జైపాల్

**కూకట్పల్లి, నేటిధాత్రి:** తెలంగాణ అత్యంత వెనుకబడిన తరగతుల (ఎం బిసి) అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమితులై బుధవారం రోజు ప్రమాణస్వీ కారం చేసిన జెరిపేటి జైపాల్ వారిని 122 డివిజన్,దండే శ్రీనివాసరావు డిసిసి ఉపాధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా మర్యా దపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. కార్యక్ర మంలో సీనియర్ నాయకులు దండే శ్రీనివాస్ రావు, సూర్య ప్రకాష్, కిషన్, ప్రసాద్, సాయి కుమార్, శ్రీనివాస్ పోసాని తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై ప్రశాంత్ కు కాంగ్రెస్ శ్రేణుల ఘన సత్కారం



**నల్లబెల్లి, నేటిధాత్రి:**
ఇటీవల పదవి బదలిలో భాగంగా నల్లబెల్లి ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రశాంత్ బాబును బుధవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కొండి అశోక్, మాసం పెల్లి ప్రభాకర్, వేముల శేఖర్, రాజ్ కుమార్, బిక్షపతి, సురేందర్, నరేష్, రాజు, మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రూ. లక్ష లోపు రుణమాఫీ

▶▶వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్

**సిరిసిల్ల(నేటి ధాత్రి):**
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులైన రైతులందరికీ రూ. లక్ష లోపు రుణాలు 23, 779 రైతులకు మాఫీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకం అమలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ఈ క్రింది రైతు వేదికల్లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని పేర్కొన్నారు. వేములవాడ మండలం మారపాక, చందుర్తి, బోయినపల్లి మండలం కొదురుపాక, కోనరావుపేట మండలం నిజామాబాద్, వేములవాడ అర్బన్ మండలం హన్మాజీపేట, తంగళ్ళపల్లి మండలం తాడూరు, ముస్తాబాద్ మండలం బదనకల్, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్,



ఇల్లంతకుంట, వీర్నపల్లి, రుద్రంగి రైతు వేదికల్లో కార్యక్రమాన్ని చేపట్టనున్నామని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని రైతు వేదికలు, గ్రామపంచాయతీ భవనాల వద్ద రైతుల రుణ మాఫీ వివరాల జాబితా ప్రదర్శించాలని ఆదేశించారు. రుణమాఫీ పొందే రైతులు వారి గ్రామాల్లోని ఆయా ప్రదేశాల వద్ద జాబితా సరిచూసుకోవాలని కోరారు. రైతు వేదికల వద్ద కార్యక్రమాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతు రుణమాఫీ పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు సందేశం ఇవ్వనున్నారని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. రైతు వేదికల వద్ద నిర్వహించనున్న కార్యక్రమాలకు రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు. ఇక్కడ మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా తొలి ఏకాదశి పూజలు



**రఘునాథపల్లి( జనగామ ) నేటిధాత్రి:**
మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం తొలి ఏకాదశి పండుగ సందర్భంగా తెల్లవారుజామున వివిధ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు పిండి పోలు శ్రీనివాస్ శర్మ నేపథ్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నైవేద్యంగా సమర్పించారు.. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ పెద్ద ఉపేందర్ గుప్తా,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్,పద్మశాలి సంఘం జనగామ జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి, రాజేశ్వరి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ లో ఘనంగా మొహర్రం వేడుకలు

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డ్ అమరవాది లో బుధవారం మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి.రామకృష్ణాపూర్, గద్దెరాగడి ఏరియాలలో సైతం మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున అసన్, హుస్సేన్‌సాబ్‌ల సవారిని ఆయా ఏరియాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్లను అమరవాది గ్రామంలో ఊరే గించారు. భక్తులు దట్టీలు, పూలు,మాలీజా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఐదవ వార్డ్ కౌన్సిలర్ జిలకర మహేష్ పీర్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. పుర పరిధిలోని ప్రజలు మతాలకతీతంగా మొహర్రం వేడుకలలో పాల్గొని పీర్ల ను సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు.



## వనపర్తి లో 5 రూపాయల భోజనం పథకం ఏర్పాటు చేయాలి

**వనపర్తి, నేటిధాత్రి:**
వనపర్తి జిల్లా కేంద్రంలో ఐదు రూపాయల భోజన పథకం ఏర్పాటు చేయాలని గతంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేశామని దళిత రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల వెంకటేష్, సుమన్ మిత్రుడు శరత్ చంద్ర, ప్రభాకర్ లు జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ ను ఆయన చాంబర్లో కలిసి వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్ మహబూబ్ నగర్ నాగర్ కర్నూల్ గద్వాల్ ఇతర ప్రాంతాలలో ఐదు రూపాయల భోజనం పథకం అమల్లో ఉన్నదని వారు అడిషనల్ కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రానికి వివిధ మండలాలు, గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు ఇతర పనుల నిమిత్తం ప్రజలు వస్తుంటారని వారి ఆకలి తీర్చడానికి 5 రూపాయల భోజన పథకం వెంటనే ఏర్పాటు చేయించాలని వారు కోరారు.



నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ

17-07-2024 బుధవారం

# ఎస్సై ప్రశాంత్‌కు కాంగ్రెస్ శ్రేణుల ఘన సత్కారం




**నల్లబెల్లి, నేటిధాత్రి:**
ఇటీవల పదవి బదలిలో భాగంగా నల్లబెల్లి ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రశాంత్ బాబును బుధవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కొండి అశోక్, మాసం పెల్లి ప్రభాకర్, వేముల శేఖర్, రాజ్ కుమార్, బిక్షపతి, సురేందర్, నరేష్, రాజు, మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్

**పరకాల, నేటిధాత్రి :**
పరకాల మున్సిపల్ పరిధిలోని పాత మసీదు రోడ్డులో 14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమా రఘుపతి గౌడ్ ఆధ్వర్యంలో నూతన సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమాన్ని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్,ఎన్ఎస్యుఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షుడు కొక్కిరాల స్వాతి-తిరుపతిరావు, కాంట్రాక్టర్ తనుగుల సుధాకర్,కాంగ్రెస్ పార్టీ మాజీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అలీ,సీనియర్ నాయకులు జాల రవీందర్ రెడ్డి,మాజీ వార్డు మెంబర్ ఎండి



బదరుద్దీన్,సిరికొండ రజనీకాంత్,గందె శివ శంకర్,నాయకులు బొచ్చు జెమిని, ఎన్ఎస్యుఐ నాయకులు ఏకు అభిలాష్,ఇనుగాల హర్షవర్ధన్,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో చెత్త డబ్బాలను ఏర్పాటు చేయాలి

**పరకాల, నేటిధాత్రి :**
హనుమకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీలోని పలు కాలనీలలో తడి పొడి చెత్త డబ్బాలు లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది చెత్త నువేసే డబ్బాలు లేకపోవడంతో కాలనీవాసులు ఆ చెత్తను ఎక్కడపడితే అక్కడ వెయ్యడం వ్యాపారస్తులు వ్యాపారం నిర్వహించే చోట చెత్తను, అన్నం కూర మరియు కూరగాయల వ్యర్థాలను పడవేసి వెళ్లడం జరుగుతుందని ఇలా షాపులో ముందు వ్యర్థాలను పడేసి వెళ్లడం వలన దోమల బెడద ఎక్కువ అవుతుందని తమకు ఇబ్బంది కలుగుతుందని దుర్వాసన వచ్చి ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని షాపుల యజమానులు




వాపోయారు. వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని స్థానిక మున్సిపల్ అధికారులు ఎక్కడెక్కడ అయితే చెత్త డబ్బాలను ఏర్పాటు చేయలేదో ఆ కాలనీలో వెంటనే చెత్త డబ్బాలను ఏర్పాటు చేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.

# చిర్రరాజుకు శుభాకాంక్షలు తెలిపిన ఇస్తారి



**కేయూ క్యాంపస్, నేటిధాత్రి :**
కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులుగా నియమింపబడ్డ తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చిర్రా రాజు గౌడ్‌కు ఈరోజు కాకతీయ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఆకుట్) ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ ఇస్తారి అభినందనలు తెలుపుతూ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రాడ్యు యేట్స్ ఫోరం (టి.జి.ఫ్) కేయూ అధ్యక్షులు డాక్టర్ విజయ్ కుమార్, కేయూ తెల ంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉమా శంకర్, కోశాధికారి శివకుమార్, పార్ట్ టైం అధ్యాపకులు డాక్టర్ బిక్షపతి, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరం నాయకులు అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి కుటుంబం




**నర్సంపేట, నేటిధాత్రి :** ఏఐసీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా వరంగల్ పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు.వైకుంఠ తొలి ఏకాదశి పండుగ కావడంతో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కుటుంబ సభ్యులు సతీమణి శాలినితో పాటు కుమారుడు అవియుక్త్ రెడ్డి, అనన్యరెడ్డి బుధవారం శక్తిపీఠం భద్రకాళి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నర్సం పేట నియోజకవర్గం లోని ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

# వృద్ధుని ఆత్మహత్యపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి

**హసన్ పర్తి, నేటిధాత్రి :**
సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ గోపాలపురం, హనుమకొండ అధ్వర్యంలో హసన్ పర్తి మండలం, అనంతసాగర్ గ్రామానికి వెళ్లడం జరిగింది. గ్రామంలో జూలై 1న మెట్టే బొందయ్య అనే వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడని, ఆ వార్త కొంత ఆలస్యంగా జూలై 10న పత్రికలో వెలుగుచుడండం జరిగింది. ఈ సందర్భంగా మా సంస్థ అధ్యక్షులు దామెర నర్సయ్య (రిటైర్డ్ డి.ఎస్.పి) అధ్వర్యంలో నిజ నిర్ధారనకోసం కమిటీగా వెళ్ళడం జరిగింది, మెట్టే బొందయ్య (90) గారికి ఇద్దరు కుమారులు ఉనారు. వారెవరూ ఇతనిని పట్టించుకోకపోవడంతో అనాధగా వెల్లదీస్తూ విసిగి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతనికున్న 8 ఎకరాల ఆస్తిని ఇద్దరు కొడుకులు పంచుకుని, కనీసం అన్నంకూడా పెట్టకుండా హింసిస్తున్నారని ఎవరికి మొరపెట్టుకున్నా చివరికి హన్మకొండ గ్రీవెన్ సెల్ లో జూన్ 24 న జిల్లా కలెక్టర్ కి, పిటిషన్ ఇచ్చినా పట్టించుకోలేదని పిటిషన్ లో తెలిపారు. పైగా తనను బావిలో పడి లేదా మందుతాగి చనిపొమ్మని తన కొడుకులు అన్నారని కలెక్టర్‌కి ఇచ్చిన ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. తప్పని సరి పరిస్థితుల్లో అతను ఉరివేసుకుని



ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. పత్రికలో వచ్చిన ఈ విషయాలను చూసి ఈ విషయమై మా సంస్థ కమిటీ సభ్యులు నిజ నిర్ధారణ కోసం గ్రామానికి వెళ్ళగా మెట్టే బొందయ్య తానే స్వయంగా వండుకుని తినేవాడని, ఆత్మగౌరవం కలవాడని స్థానికులు అన్నారు. అతని సమస్యలను జూన్ 24 న కలెక్టర్ కి రాత పూర్వకంగా విన్నవించినా ఎలాంటి స్పందన లేకపోవడంతోనే వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడని మా కమిటీ దృష్టికి వచ్చింది. అతని ఆత్మహత్య కూడా అనుమానాస్పదంగానే ఉన్నది. పోలీస్ ఎంక్వయిరీలో మరియు పోస్ట్ మార్టం లో మరిన్నివిషయాలు తెలిసే అవకాశమున్నది. అధికారులు సకాలంలో స్పందించి ఉంటే అతను ఇట్టి అఘాయిత్యనికి పాల్పడేవాడు కాదని మాకమిటీ అభిప్రాయపడినది. సంఘటన జరిగిన ఇంట్లోనే కమిటీ మెట్టే బొందయ్య పెద్ద కుమారుడు, కోడలుతో చుట్టుపక్కల వారితో మాట్లాడడం జరిగింది. దయచేసి సంబంధిత జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఈ విషయమై నిజ నిర్ధారణ చేసి దొషులపై కఠినచర్యలు తీసుకోగలరని భవిష్యత్తులో వయోవృద్ధుల పిటిషన్లపై సకాలంలో స్పందించి ఇలాంటి అఘాయిత్యాలు పునారావృతం కాకుండా చూడాలని కోరుచున్నాము. 2007 తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టంప్రకారం ప్రతి పోలీస్ స్టేషన్ పర్దిలో "వృద్ధమిత్ర" స్వచ్ఛంద కమిటీలు ఏర్పాటు చేస్తే ఇలాంటి సంఘటనలను కొంతైనా అరికట్టే అవకాశం ఉన్నదని కమిటీ అభిప్రాయపడింది. ఈ సందర్భంగా మెట్టే బొందయ్యకు శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కమిటీలో తేరాల యుగంధర్, గోకారపు రాజేందర్, మార్క రవీందర్, పప్పుల రమేష్, మూల ఆయిలయ్య, నిగ్గల ప్రసాద్, కుక్కల సమ్మయ్య, ముచ్చ సాంబయ్య, నిగ్గల సాంబయ్య, గోపరబోయిన రాజు మరియు చుట్టుపక్కల స్థానికులు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు హాజరైన నన్నపునేని నరేందర్



**నేటిధాత్రి, వరంగల్ తూర్పు :**
తొలి ఏకాదశి సందర్భంగా కాశిబుగ్గ ఓ సిటీలోని శ్రీ బీరన్న స్వామి దేవస్థానం కమిటీ యొక్క ఆహ్వానం మేరకు దేవస్థానంలో జరిగిన బోనాల పండుగకు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్, తదానంతరం మాజీ ఎమ్మెల్యేకి శాలువా కప్పి స్వామి వారి ప్రసాదలు అందచేసిన దేవస్థానం కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, దేవస్థానం కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు శేషు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గిర్నిబావిలో పోలీసుల వాహనాల తనిఖీలు

- వాహనాలు నడిపేటప్పుడు కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.
- దుగ్గొండి సీఐ రాజగోపాల్ గౌడ్..

**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట సబ్ డివిజన్ పరిధిలోని దుగ్గొండి మండలం గిర్నిబావిలో దుగ్గొండి సీఐ రాజగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లుతో కలిసి పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. వరంగల్ - నర్సంపేట ప్రధాన రహదారిపై పలు వాహన ధృవీకరణ పత్రాలను పరిశీలన చేశారు.అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. వచ్చిపోయే అనుమానం కలిగిన వాహనాల్లో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోజురోజుకు యువత డ్రగ్స్,గంజాయి బారిన పడి వాటికి బానిసై తున్నారనే ఉద్దేశ్యంతో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి



ఒక్క వాహనదారులు సరైన పత్రాలతో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడుపకూడదని అలా నడిపితే చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రతీ ఒక్కరూ వారి కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని ప్రయాణం చేయాలని సీఐ రాజగోపాల్ గౌడ్ కోరారు.ఈ తనిఖీల్లో దుగ్గొండి ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# తోటి మిత్రుడి తండ్రికి నివాళులర్పించిన ఆర్ఎంపీలు

**నడికూడ, నేటిధాత్రి:**
మండలంలోని చౌటుపర్తి గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి బిట్ల సత్యం తండ్రి బిట్ల సాంబయ్య అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నడికూడ మండల అధ్యక్షుడు పాశికంటి రమేష్ ఆధ్వర్యంలో వారి స్వగ్రామమైన నడికూడ మండల కేంద్రంలోని నివాసానికి వెళ్లి మిత్రుడిని పరామర్శించి,వారి తండ్రి భౌతిక కాయానికి నివాళులర్పించడం జరిగింది. అనంతరం మండల కమిటీ తరపున రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేయడం



జరిగింది. పరామర్శించిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి రాజేందర్, కోశాధికారి మార్త సురేష్, స్థానిక ఆర్ఎంపీలు తోంబురపు రజనీకాంత్,లోకటి నగేష్,బైరి సుధీర్ కుమార్, అడికిచెర్ల అశోక్, గడల ప్రశాంత్ తదితరులున్నారు.

# చల్లా పరామర్శ..



**నడికూడ, నేటిధాత్రి:**
మండలంలోని రాయపర్తి గ్రామంలో ఇటీవలే మృతిచెందిన మారం కనిక రెడ్డి కుటుంబసభ్యులను బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కూడా అనుమతులతో గ్రామాల్లో గృహ నిర్మాణాలకు ఇబ్బందులు

**కమలాపూర్ (హన్మకొండ), నేటిధాత్రి:**
కమలాపూర్ మండల పరిధిలో గల పలు గ్రామాలను కూడా పరిధిలో కి రావడం వల్ల ఆయా గ్రామాల్లో నూతన గృహ నిర్మాణాలు చేయాలనుకునే నిర్మాణదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారని టీపీసీసీ కోర్డినేటర్ తౌటం రవీందర్ తదితరులు నూతన కూడా చైర్మన్ ఇనుగాల వెంకట రామిరెడ్డి నీ కలిసి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని వినతి పత్రం సమర్పించారు. కూడా చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వెంకట రామిరెడ్డి నీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం కమలా పూర్‌తో పాటు మండల పరిధి లోగాల ఉప్పల్,దేశ రాజ్‌పల్లి, కానిపర్తి,శంబు నిపల్లి,గూడూరు, నేరెళ్ల,



మాదన్న పెట్, గూనిపర్తి,అంబాల,శ్రీరాంలపల్లి గ్రామాలు కూడా పరిధిలో రావడం, గత ప్రభుత్వం నూతన గృహ నిర్మాణాలకు కూడా నుండి అనుమతులు తీసుకోవాలనే నిబంధన తో సామాన్య ప్రజల కు అవగాహన లేక ఇబ్బంది పడుతున్నారని,వెంటనే పాత పద్ధతిలో ఆయా గ్రామ పంచాయతీ లోనే అనుమతులు మంజూరు చేసేటట్లుగా సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో నాయకులు దేశిని ఐలయ్య గౌడ్, విష్ణుదాస్ వంశిదర్,నాంపల్లి ప్రభాకర్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు

**శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు**

**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండల కేంద్రంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కం డేయ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు మార్త రాజకుమార్ ఉదయమే సుప్రభాత సేవ, పంచామృత అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. తొలి ఏకాదశి ని పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ వెంకటేశ్వర స్వామిని



దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా బీరన్న బోనాలు

**కమలాపూర్ (హనుమకొండ), నేటిదాత్రి :**
తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉప్పల్ గ్రామంలో బుధవారం గొల్ల కురుమ కులస్తులు తమ ఆరాధ్య దైవమైనా బీరన్న బోనాలు జరుపుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలను నెత్తిన పెట్టుకుని డప్పు చప్పుల్ల నడుమ గ్రామంలో ఊరేగింపుగా బీరన్న దేవాలయం వెళ్లి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళల తో పాటు కుల పెద్ద మనుషులు బండారి శ్రీనివాస్, కొనుపుల రామచందర్, వీరబోయిన ఐలయ్య,మేకల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల అభ్యున్నతికి టీయూడబ్ల్యూజే 143 కృషి

- టీయూడబ్ల్యూజే 143 నాయకులు బి ఆర్ లెనిన్, కక్కెర్ల అనిల్ కుమార్,తుమ్మ శ్రీధర్ రెడ్డి
- నర్సంపేటలో జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



**నర్సంపేట, నేటిధాత్రి:**
వరంగల్ జిల్లా జర్నలిస్టుల సంక్షేమాభివృద్ధి కోసం పాటు పడతామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ 143 కన్వీనర్ బీఆర్ లెనిన్ ,వరంగల్ కన్వీనర్ కక్కర్ల అనిల్ కుమార్,కో కన్వీనర్ తుమ్మ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణంలో నూతనంగా టియుడబ్ల్యూజే 143 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి సభ్యత్వ నమోదు రశీదులను అందజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం జర్నలిస్టుల సమస్యలను యూనియన్ దృష్టికి పలువురు జర్నలిస్టులు తీసుకువెళ్లారు.
ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఉగ్గిడి. శివుడు (ఆంధ్రజ్యోతి),అబ్బు వెంకట్ రెడ్డి (సాక్షి),రడం శ్రీనివాస్ (వార్త), కారుపోతుల విజయ్ కుమార్ (నమస్తే తెలంగాణ), గొడిశాల సదానాందం (టీ న్యూస్) పుల్లూరి శ్రీనివాస్ (టివి5) వడ్డకొండ రాజ్ కుమార్( ఐ న్యూస్) సొదరాపు మధు, కుమార్ (నమస్తే తెలంగాణ) సాక్షి రిపోర్టర్స్ అనిల్,సాంబయ్య, ఆకుల అశోక్,రమేష్ వీరాచారి( 6 టివి) ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వీడ్కోలు సమావేశాలపై ఆంక్షలు సరికాదు

**నడికూడ, నేటిధాత్రి:**
సర్వేపల్లి రాధాకృష్ణన్ ను బండిపై ఊరేగింపు చేసిన విద్యార్థులు నడికూడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పాఠశాల నుండి బదిలీపై వెళ్లినప్పుడు వీడ్కోలు సమావేశ అనంతరం విద్యార్థులందరూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్న బండిపై కూర్చోబెట్టి ఊరేగింపుగా స్టేషన్ వరకు తీసుకెళ్లిన ఉపాధ్యాయుల, విద్యార్థుల సంస్కృతి మనది.ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశం అనేది అనాదిగా తరతరాలుగా వస్తున్న సంప్రదాయం.ఏ స్కూల్లో అయితే ఉపాధ్యాయులు ట్రాన్స్ఫర్ కావడం జరుగుతే వాళ్లకు అనుకూలమైన ఒకరోజు డిసైడ్ చేసుకొని ట్రాన్స్ఫర్ అయినటువంటి ఉపాధ్యాయులను పిలిపించుకొని విద్యార్థుల మధ్య గ్రామస్తుల మధ్య సత్కారం చేసి పంపడం ఆనవాయితీగా వస్తుందనీ నడికూడ మండల శాఖ పిఆర్‌టియు అధ్యక్షులు అచ్చ సుదర్శన్ అన్నారు.కానీ ఇక్కడ ప్రైవేట్ స్కూల్లో మాదిరి ఎక్కడో పోయి ఫేర్వెల్ చేసుకునే వీలుండదు.ప్రైవేట్ పాఠశాలల మాదిరిగా ఫేర్వెల్ అనేది డీజేలు పెట్టి డాన్సులు చేసేది కాదు కదా!! ఎంతో కాలంగా ఒక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీ,పదోన్నతి, పదవీ విరమణ పొందుతున్న సందర్భంలో వారి సేవలకు గుర్తింపుగా చేపట్టే వీడ్కోలు సమావేశాలపై విద్యాశాఖ అధికారులు ఆంక్షలు విధించడం సరికాదని అచ్చ సుదర్శన్



అన్నారు.విద్యార్థు లకు,టీచర్లకు మధ్య ఉండే అనుబంధం,ఆప్యాయతలకు ప్రతీకగా సమావేశం చేపట్టడాన్ని,పిల్లల తోటి టీచర్ల భావవ్యక్తీకరణకు ఆటంకం కల్గించడం సరి కాదన్నారు. సంగారెడ్డి జిల్లా డీఈవో ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు.

# సీఎస్ఐ చర్చ్ కాలనీలో అమ్మమాట అంగన్వాడీబాట కార్యక్రమం

**పరకాల, నేటిధాత్రి :**
అమ్మ మాట అంగన్వాడి బాట సిఎస్ఐ చర్చ్, సిఎస్ఐ చర్చ్ ఎస్ సి కాలనీ అంగన్వాడి సెంటర్లలో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం హేమలత అన్నారు పరకాల పట్టణంలోని సి ఎస్ ఐ చర్చ్ ఎస్సీ కాలనీ, ఈఎస్ఐ చర్చ్ రెండవ సెంటర్ లలో ఈనెల 15 నుండి 20 వరకు ఆరు రోజులపాటు నిర్వహించనున్న అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని సూపర్వైజర్ ఎం హేమలత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించినారు గర్భిణీలకు బాలింతలకు కిశోర బాలికలకు అవగాహన కల్పించినారు అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు విద్యను అందించడం కాక ఎత్తుకు తగ్గ బరువు బరువుకు తగ్గ



ఎత్తు ఉన్నారా అని పరిశీలిస్తూ వారి ఆరోగ్య పరిస్థితిని ప్రతి నెల చూడడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మడికొండ భాగ్య, ఓ ఎలిజ బేతు, బి మంజుల, నీలా, పిట్టా అరుణ, డి అరుణ, ఆయాలు ఓ శారద, బి సమ్మక్క, తల్లులు, పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేరెళ్ల శారద గౌడ్కు సన్మానించిన కార్పొరేట్



**కూకట్పల్లి, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మ న్‌గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు నేరెళ్ల శారద గౌడ్‌ని 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బుధవారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా వైస్ ప్రెసిడెంట్ దుర్గారాణి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిషన్ రావు, బి.సి సీనియర్ నాయకులు ఎమ్.విఠల్, పోశెట్టిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 5 కోట్లు స్వాహా చేసిన యూనియన్ బ్యాంకు మేనేజర్‌పై కేసు నమోదు

**నిజామాబాద్ జిల్లా, నేటిధాత్రి :**
లోన్ ఇప్పిస్తామని నమ్మిం చాడు. ఆ బ్యాంక్ మేనేజర్ మాటలు నమ్మి లోన్ కోసం అప్లై చేశారు. అయితే.. లోన్‌నైతే మంజూరైంది.. కానీ..లబ్ధిదారుల ఖాతాల్లో మాత్రం ఆ లోన్ నిధులు జమ కాలేదు. నిజామాబాద్‌లో యూనియ న్ బ్యాంకు మేనేజర్ ఘరా నా మోసం తాజాగా వెలుగులోకి వచ్చింది. 40 మందికి చెందిన రుణాల సొమ్ము 5 కోట్లు కాజేశాడు బ్యాంక్ మేనేజర్ అజయ్. లోన్ కోసం అప్లై చేసుకున్న వారికి.. 8 నెలల క్రితం టర్మ్ లోన్‌తో పాటు సీసీ లోన్‌లు మంజూరయ్యాయి. అయితే.. లోన్ మంజూరైన వెంటనే.. ఆ సొమ్మును తన ఖాతాకు బదిలీ చేసుకున్నాడు. బ్యాంక్ మేనేజర్. బ్యాంక్ మేనేజర్ మాటలు నమ్మి మోసపోయిన బాధితులు పోలీస్ స్టేషన్‌లో కంప్లైట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు.. రుణాల మంజూరులో అక్రమాలు జరిగినట్టు గుర్తించారు. 5 కోట్ల రూపాయలతో ఉడాయించిన యూనియన్ బ్యాంక్ మేనేజర్ అజయ్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు..

## తెలంగాణ ఉద్యమ కళాకారుడు వేముల నరేష్ కన్నుమూత



**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ ఉద్యమ కళా కారుడు, అరుణోదయ సంస్కృతిక సంస్థ మాజీ నాయకుడు వేముల నరేష్ మృతి చెందారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన హైదరాబాదు లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళ వారం రాత్రి కన్నుమూశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్య మంలో ఎన్నో వేదికలపై తన పాటలతో ప్రజలను చైతన్య పరిచాడు. ఆయన మృతి పట్ల తోటి కళాకారులు, అభిమానులు నివాళులు అర్పిస్తున్నారు...

## కులగణనపై ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం

**–బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
బీసీ రిజర్వేషన్లు పెంచడానికై రాష్ట్ర ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ రూపొందించడం కోసం మంగళవారం సచివాలయంలో కులగణనపై ప్రభుత్వం ముందడుగు వేయడం అభినందనీయమని, కులగణనకు తక్షణమే డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి.. కులగణన నిర్వహించి..బీసీ రిజర్వేషన్లను పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టడానికి కులగణనపై విధి, విధానాలను రూపొందించి..మార్గదర్శకాలు విడుదల చేయడానికి మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయడం చాలా శుభ పరిణామం అని మహేందర్ గౌడ్ అన్నారు. ఈ సమావేశంలో సమగ్ర కులగణనకు రాష్ట్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసినట్లుగా మేము భావిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టడానికై..ఒకటి, రెండు నెలల్లోనే మొత్తం గణాంకాలు సేకరించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టడానికి (సాఫ్ట్‌వేర్) అధునాతన సాంకేతిక విధానం అందుబాటులో ఉందన్నారు. గతంలో 2014లో సమగ్ర కుటుంబ సర్వే ఒక్కరోజులో చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వం లోని ఉద్యోగులకు దక్కుతుందన్నారు. ఎందరో సమర్థత గల అధికారులు, ఉద్యోగులు సమగ్ర కులగణనను చేపట్టడానికి ఎక్కువ సమయం తీసుకోకుండా ఒకటి, రెండు నెలల్లోనే సంపూర్ణంగా చేసే అవకాశం ఉందన్నారు. కర్ణాటకలో గాని, ఆంధ్రప్రదేశ్ లో గాని కుల గణనను చేయడానికి ఒకటి, రెండు నెలలు పట్టిందని, 13 కోట్ల జనాభా గల బీహార్ రాష్ట్రంలో సైతం మూడు నెలల సమయం పట్టిందన్నారు. మూడున్నర కోట్ల జనాభా కలిగిన తెలంగాణ రాష్ట్రంలో అతి తక్కువ సమయంలోనే సమగ్ర కుల గణన చేపట్టడానికి చాలా అవకాశాలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే సమగ్ర కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను పెంచుతారన్న నమ్మకం ఉందన్నారు. రైతు రుణమాఫీ విషయంలో ఆగస్టు 31 లోపు చేసి తీరుతామని వాగ్దానం చేసి, ఈరోజు దాని అమలుకు చెప్పిన సమయానికి రుణమాఫీ చేస్తుండడం సీఎం రేవంత్ రెడ్డి మాటలకు, విశ్వసనీయతకు నిదర్శనం అన్నారు. సమగ్ర కుల గణనను కూడా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే చేపట్టి..బీసీ రిజర్వేషన్లను పెంచి..బీసీలకు రాజకీయంగా అన్యాయం చేయకుండా చర్యలు చేపట్టి బీసీలకు న్యాయం చేయాలన్నారు. రెండు, మూడు రోజుల్లోనే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కలను కలిసి కుల గణనను చేయవలసిన ఆవశ్యకతను వివరిస్తూ..బీసీ సమాజం తరపున ఆకాంక్షలను, బీసీ సమాజం డిమాండ్ ను వారి ముందు ఉంచుతామన్నారు.

## జంపన్న వాగులో ఆటో డ్రైవర్ గల్లంతు

**కాపాడిన స్థానికులు**



**ములుగు జిల్లా, నేటిధాత్రి :**
ములుగు జిల్లాలో ఎడతెరి పి లేకుండా కురుస్తున్న వర్షాలతో జంపనవాగు ఉగ్రరూపం దాల్చింది.. ఉధృతంగా ప్రవహిస్తుంది.. వరద ఉధృతిని అంచనా వేయకుండా లో లెవెల్ కాజ్ వే దాటుతుండగా ఓ ఆటో వాగులో గల్లంతయింది. వాగులో కొట్టుకుపోయిన ఆటోను స్థానికులు బయట కు తీశారు.. స్థానికుల సహాయంతో ఆటో డ్రైవర్ ప్రాణాలతో బయట పడ్డా డు. ఈ ప్రమాదం ములుగు జిల్లా తాడ్వాయి మండలం చింతల్ క్రాస్ వద్ద జరిగింది. వినోద్ అనే ఆటో డ్రైవర్ నిత్యవసర వస్తువులు తన ఆటోలో వేసుకొని నార్లా పూర్ వైపు వెళ్తున్నాడు.. ఈ క్రమంలో చింతల్ క్రాస్ వద్దలో లెవెల్ కాజ్వే దాటుతుండగా వరద ఉధృతికి ఆటో వాగులో కొట్టుకు పోయింది. ఆటో వరదలో కొట్టుకపోతుండగా, స్థానికులు గమ నించి ఆటోను బయటకు తీశారు. గల్లంతైన ఆటో డ్రైవర్లు కూడా స్థానికులు సురక్షితంగా బయటకు తీశారు..జంపన్న వాగు వరద ఉధృతిని అంచనా వేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో స్థానికులు ఉండడం వల్ల ఆటో డ్రైవర్ ప్రాణంతో బయట పడ్డా రు.ఆటోలో ప్రయాణికులు ఎవరు లేకపోవడంతో అంతా ఊపిరిపించు కున్నారు.

## ఎస్సై శ్రీనివాస్ మృతికి కారణమైన సిఐని అరెస్టు చేయాలి

- దళిత ఉద్యోగస్తులపై అగ్రవర్ణాల ఉద్యోగుల పెత్తనం.
- కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చక్రవర్తి.



**నల్లబెల్లి, నేటిధాత్రి:**
రాష్ట్రవ్యాప్తంగా సంచలం సృష్టించిన ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ పై అధికారుల ఒత్తిడితో ఆత్మహత్య చేసుకొని మరణం చెందగా బుధవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్క పేట గ్రామంలో దశదినకర్మ కార్యక్రమానికి కుల అసమానతల నిర్మూల పోరాట సమితి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస్ అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న క్రమంలో సీఐ జితేందర్ రెడ్డి మిగతా సిబ్బందితో కలిసి అక్రమ వసూళ్లకు పాల్పడుతుంటే దానిని శ్రీనివాస్ వ్యతిరేకించడంతో అతనిపై సీఐ జితేందర్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఎన్నో సందర్భాల్లో విధులకు ఆటంకం కలిగించి ఎన్నో అవమానాలు చేస్తూ కుల వివక్షకు గురి చేయడంతో మానసిక ఆందోళన చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య పాల్పడగా యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించాడు సీఐ వేధింపులపై ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం తో వేధింపులు మరింత పెరిగి ఆత్మహత్యకు పాల్పడడని కుటుంబ సభ్యులు తెలిపారు ప్రజలందరికీ భరోసా కల్పించాల్సిన పోలీసులు తమ తోటి పనిచేసే సహ ఉద్యోగులపై కుల వివక్షత, అణచివేతలకు పాల్పడం దేనికి సంకేతం పోలీస్ వ్యవస్థలో కూడా దళిత పోలీసులపై కుల వివక్ష కొనసాగుతుందని అందుకు నిదర్శనమే శ్రీనివాస్ మరణం ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం వేదింపులకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకపోవడంలోప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని నీతి నిజాయితీగా ఉన్న అధికారులపై అవినీతిని ప్రోత్సహిస్తున్న అగ్రవర్ణాల కులాల ఉద్యోగుల పెత్తనం ఏమిటని వారన్నారు అంత్యక్రియల రోజున భద్రాది కొత్తగూడెం జిల్లా ఎస్పీ నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేస్తామని హామీ ఇచ్చి పది రోజులై కావస్తున్న కూడా సిఐ జితేందర్ రెడ్డిని అరెస్టు చేయకపోవడం శోచనీయం దళిత ఉద్యోగి కాబట్టే రాష్ట్ర ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం వహిస్తుందని ఎస్సై శ్రీనివాస్ మరణానికి కాకులైన సీఐ జితేందర్ రెడ్డిని దానికి సహకరించిన సిబ్బందిని వెంటనే అరెస్టు చేయాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గన్నారపు సరోజన రైతు సంఘం నాయకులు రామచంద్రయ్య, గోవిందు, తంపుల మొగిలి, సైదమ్మ, చైతన్య భారతి, గుండె ప్రమోద్ ఎర్ర మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి పండగ రోజే మత ప్రచారం చేస్తున్నక్రైస్తవులు

- హిందూ సంఘాలు, ప్రజల ఆధ్వర్యంలో మత ప్రచారం అడ్డగింత...
- వీరిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్...



**ఓదెల (పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:**
ఓదెల మండలం గూడెం,ఇందుర్తి, శానగొండ, పోత్కపల్లిలో తొమ్మిది వాహనాలలో దాదాపు అరవై నుండి డెబ్బై మంది మైక్ సెట్ పెట్టుకుని మతమార్పిడి చేయనికి వచ్చిన క్రిస్టియన్స్ ని హిందూ సంఘాలు,భజరంగ్ దళ్,ఆర్ ఎస్ ఎస్,బీజేపీ నాయకులు,ప్రజలు మత ప్రచారం చేయకుండా అడ్డుకున్నారు.సంఘటనా స్థలానికి చేరుకున్న పోత్కపల్లి ఎస్సై జి.అశోక్ రెడ్డి, ఏ ఎస్సై లక్ష్మిరాజం, మరియు పోలీస్ సిబ్బంది మత ప్రచారం చేస్తున్న క్రిస్టియన్స్ ను వారి వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది.హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి రోజే మతమార్పిడికి ప్రయత్నించిన క్రిస్టియన్స్ ను పోలీసులు చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వాళ్లపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘ నాయకులు, బీజేపీ నాయకులు కాంరెంగుల శ్రీనివాస్,పులి కొమురయ్య,శనిగరపు రమేష్, సిరిసేటి వీరస్వామి గౌడ్,నల్లగొని శ్రీనివాస్ గౌడ్ అనిల్ రావు,రాజ్ కుమార్, పృధ్విరాజ్, పుప్పాల రమేష్, నవీన్, చర్లపల్లి రాజు, శనిగారపు రవీందర్, సత్యనారాయణ యాదవ్, రాకేష్, రాజిరెడ్డి, ఆర్ఎస్ఎస్ నాయకులు నిఖిల్, ఉభయ రెడ్డి, హిందు వాహిని నాయకులు కుమార్, కృష్ణ, తదితరులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మతిస్థిమితం కోల్పోయి పిచ్చి పనులు, పిచ్చి మాటలు మాట్లాడకు

- మతిలేని గతిలేని మాటలతో అవినీతిని అంటగట్టకు
- ఈ ప్రాంత ప్రజలకు తెలుసు ఎవరు ఎలాంటి వారో
- మాజీ జడ్పీటీసీ చొప్పరి సధానందం
- మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ
- ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య



**ముత్తారం, నేటిధాత్రి :**
ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఎస్సీ సెల్ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య మాట్లాడుతూ అమృత్‌టులో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులకు సంబంధించి వివరణ ఇయ్యాలని చెప్పి వారు మాట్లాడారు నీకు వచ్చిన ఇంగ్లీష్ మా నాయకుడికి రాదు కావచ్చు నీకు చదువులో ఉన్న అనుభవం మా నాయకునికి ఉన్నదా లేదా ఈ ప్రాంతం ఈ రాష్ట్రం ప్రజలకు బాగా తెలుసు ఇక్కడ జరిగే అభివృద్ధి పనులకు ఎవరు కూడా ఆటంకపరచద్దు దీన్ని కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని పర్యవేక్షించి పనులు సత్వరమే పూర్తయ్య విధంగా చేయాలని ఆదేశించారు ఈ మతిలేని గతి లేని మాటలతోనే అవినీతికి అంటగడుతున్నవ్ అది ఎంతవరకు సమన్యాసము నువ్వు ఒకసారి ఆలోచన చేసుకోవాలి మంథని సంబంధించిన మున్సిపాలిటీ భవనం ఊరి బయట కడుతున్నవ్ అంటున్నావ్ ఒకసారి గుండె మీద చేయి వేసుకొని నువ్వు చెప్పు

**నీ రాజకీయ భవిష్యత్తుకు ముందు నువ్వు ఉన్న ఇల్లు ఎక్కడ..**

అక్కడ ఒక డబుల్ బెడ్ రూమ్ శ్రీపాద నిలయం అని చెప్పి మాయమాటలతో దొంగ మాటలతో ఒక ఇల్లు నిర్మించుకున్న మరి ఎక్కడ నుంచి నువ్వు ఎక్కడికి వెళ్ళినావు గ్రామపంచాయతీ పూర్వం అక్కడికి వెళ్లినవ్ చిన్న ఇంటి నుంచి వెళ్లి పెద్దింటికి వెళ్లిన నువ్వు మళ్లీ అక్కడ నుంచి ఎక్కడికి వెళ్ళినావు నీ రాజ భవనం ఇంద్ర భవనం విశాలమైన ప్రదేశం తీసుకొని పార్కింగ్ చూసుకొని మూడు అంతస్తులు కట్టినవ్ అక్రమంగా దోచుకొని సంపాదించేది కాకుండా మా నాయకుడికి పైన బురద చల్లే ప్రయత్నం చేస్తున్నావు నువ్వు ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్న ఇది నీ అజ్ఞానానికి నిదర్శనం మరి

**మీరు మంథని జన్మించి కమాన్పూర్ లో ఎలా నామినేషన్ వేశారు జడ్పిటిసిగా ఎలా గెలిచారు..**

ఖబర్దార్ మాట్లాడే ముందు కొంచెం సోయి ఉండి మాట్లాడుతున్నారా లేదా అనేది గమనించుకోవాలి మట్టి తల్లి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్జున్ పట్ల గ్రామంలో అంబరాన్నంటిన మొహర్రం వేడుకలు

- అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టిన పోలీస్‌లు
- మొక్కులు చెల్లించుకున్న బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్



**చేర్యాల, నేటిధాత్రి :**
మొహర్రం వేడుకలను చేర్యాల మండలంతో పాటు ఉమ్మడి మద్దూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలను బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అర్జున్ పట్ల గ్రామంలో మొహర్రం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిం చగా ఈ గ్రామానికి ఆనవాయితీగా చివరి రోజు కొడయపల్లి, ఖానాపురం, బసిరెడ్డిపల్లి, మాసిరెడ్డి పల్లి, మైసంపల్లి, గ్రామాలకు సంబంధించిన పీరీలు,సవారీలు అర్జున్ పట్ల గ్రామానికి వస్తున్నాయి... భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనగా మొహర్రం వేడుకలు అంబరాన్నంటాయి.. బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అలానే మసీద్‌లలో ప్రత్యేకంగా అలంకరించిన పీర్లకు ఆయా గ్రామాల్లో కులమతాలకు అతీతం గా భక్తులు పాల్గొని పూలు, దట్టీలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. హిందువులు, ముస్లింలు కలిసికట్టుగా పీర్ల ఎదుట డప్పుల చప్పుడులతో ఆడిపాడిన అలయ్ బలయ్ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.తొమ్మిది రోజుల నుంచి పీర్లను నెలకొల్పి పీర్ల సవారీల ఊరేగింపు ముందు డప్పు వాయిద్యాల నడుమ ఊరేగిస్తూ యువకులు, మహిళలు ఆటా, పాటలతో అలరించారు.సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం చేయించిన అనంతరం జలధి కార్యక్రమం చేపట్టారు.భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. మండలంలోని అన్ని గ్రామాలల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సర్కిల్ సీఐ. ఎల్ శ్రీను ,చేర్యాల ఎస్ఐ దామోదర్, మద్దూర్ ఏ ఎస్ఐ జగదీష్ లు చర్యలు తీసుకున్నారు.

## ఘనంగా బీరన్న బోనాల ఉత్సవం

**–డప్పు, చప్పుల మధ్య బోనాలతో ఊరేగింపుగా బయలుదేరిన కురుమ సంఘం కులస్తులు**



**మొగుళ్ళపల్లి , నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో గొల్ల, కురుమల ఆరాధ్య దైవమైనటువంటి బీరన్న బోనాల ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తొలి ఏకాదశి సందర్భంగా ఆషాడ మాసంలో ప్రజలకు ఎలాంటి రోగాలు రాకుండా, సమృద్ధిగా వర్షాలు పడాలని, మంచిగా పంటలు పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఈ బోనాల ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు కురుమ సంఘం నాయకులు రాస బిక్షపతి అన్నారు. ఈ సందర్భంగా మహిళలు బీరన్న బోనమెత్తి..డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా బీరన్న గుడికి చేరుకుని.. బీరన్నకు నైవేద్యాన్ని సమర్పించి..యాటపోతులను బలిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు రాస ఐలయ్య, రాస రవి, రాస శ్రీనివాస్, కూకట్ల శ్రీనివాస్, మహిళలు రాస సౌందర్య, రాస సుజాత, రాస ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేటిధాత్రి కథనానికి స్పందన..

- చినుకు పాడితే చిత్తడే చిత్తడి
- లక్ష్మీపురం రోడ్డును బాగు చేసిన ఎంపీడీవో దేవ వర కుమార్..

**కరకగూడెం (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ప్రధాన రహదారి చినుకు పడితే చిత్తడే, లక్ష్మీపురం రోడ్డును బాగు చేసే వారెవరు అనే శీర్షిక సోమవారం ప్రచురించడంతో స్పందించిన ఎంపీడీవో దేవ వర కుమార్, కార్యదర్శి శ్రీజ, స్పెషల్ ఆఫీసర్ మోహన్ బాబు, బుధవారం గ్రావెల్ పోసి ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ



సందర్భంగా ఎంపీడీవో దేవ వర కుమార్, స్పెషల్ ఆఫీసర్ మోహన్ బాబు, కార్యదర్శి శ్రీజ మాట్లాడుతూ. సమస్యను తమ దృష్టికి తీసుకొచ్చిన పత్రిక సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని వారన్నారు.


చినుకు పడితే చిత్తడే... చిత్తడి

ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయడమే తమ బాధ్యత అని వారన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల గ్రామపంచాయతీ లోని అన్ని గ్రామాలలో ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని బ్లీచింగ్ క్లోరినేషన్ పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నామని వారు తెలిపారు. ప్రజల దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యను పరిష్కరించిన నేటిధాత్రి తెలుగు దినపత్రికకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మోహన్ బాబు, కార్యదర్శి శ్రీజ, కారోబార్ ఉప్పలి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై పరేషాన్

- కాటారం మండలంలో రోగాలతో మంచం ఎక్కుతున్న పల్లె ప్రజలు
- పల్లెల్లో అధికారుల కంటి చూపు కరువాయే
- చుట్టం చూపుగా కాటారం జి పి కార్యదర్శి
- కలెక్టర్ కరుణిస్తారా..!



**కాటారం, నేటిధాత్రి :**
వర్షాకాలం మొదలైంది అంటే పల్లెల్లో పారిశుద్ధ్యం పనులు మాత్రం ఎక్కడ కనిపించిన దాఖలాలు లేవు. వీటికి భిన్నంగా కాటారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కొద్ది నెలల నుండి పారిశుద్ధ్యం పడకేసినట్లు ఆ గ్రామస్తులే తెలవడం గమనార్హం. వర్షాలు కురుస్తున్నాయి పలు పంచాయతీలు మొత్తం దోమల స్వైర్య విహారంతో నిండిపోతుంది. అంతట అద్వానమే... మండల పరిధిలోని కొన్ని పంచాయతీలో రహదారుల సంగతి దేవుడికెరుగు. అరకొరగా ఉన్న సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలను కాపాడడంలో మాత్రం మండల అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. దీనికి నిదర్శనమే ఈ ఫోటోలు చూస్తే చెప్పవచ్చు.

**ప్రత్యేక అధికారుల పాలన ఏమాయే..**

కాస్తో కూస్తే మెరుగ్గా ఉన్న వారి పాలన ముగిసి అధికారుల చేతికి వచ్చేవరకు వారు మాత్రం చేతులు దులుపుకుంటున్నారు. పేరుకే ప్రత్యేక అధికారుల పాలన కానీ ఇప్పటికీ కొన్ని పంచాయతీలకు ప్రత్యేక అధికారి ఎవరో అనేది తెలియదు. పారిశుద్ధ్యం పై పట్టించుకోవాల్సిన అధికారులు..

## నిజామాబాద్ నగరంలో యువకుని దారుణ హత్య

**నిజామాబాద్ జిల్లా, నేటిధాత్రి :**
నిజామాబాద్ జిల్లా కేంద్రం లో యువకుడి దారుణ హత్య కలకలం రేపింది. బుధవారం తెల్లవారు జామున వినాయక్ నగర్ ప్రాంతంలోని టీ స్టాల్ వద్ద రక్తపు మడుగులో యువ కుడు మృతదేహాన్ని చూసి న స్థానికులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. దీంతో పోలీసులకు సమా చారం అందజేయడంతో హుటా హుటిన పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మంగళవారం రాత్రే యువ కుడిని హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తు న్నారు. ఈ సందర్భంగా జిల్లా ఏసీపి సంఘటన స్థలానికి చేరుకొని హత్యకు గురైన యువకుడి మృతదేహాన్ని పరిశీలించారు. వెంటనే క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్స్ బృందాన్ని పిలిపించారు. హత్య కు గల కారణాలపై పోలీసులు విచారణ చేపడుతున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు..

# కొమురవెల్లి మల్లికార్జున దేవస్థానం ఏఈఓ గంగా శ్రీ నివాస్ ను సస్పెండ్ చేయాలి

- సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి
- బాసరలో సస్పెండ్ ఐనా తీరు మారలేదు
- మల్లన్న ఆలయ కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు
- తోటి ఉద్యోగులపై దాడులకు పాల్పడుతున్న వైనం
- సెలవు పెట్టకుండా విహారయాత్రలు చేసిన చర్యలు లేవు
- బంగారం గొలుసు మాయం ఘటనలో గంగా శ్రీనివాస్ ను విచారించాలి
- విచారణ జరిపి శాశ్వతంగా సస్పెండ్ చేయాలి





**కొమురవెల్లి, నేటిధాత్రి:**
ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో నిన్న జరిగిన హుండీ లెక్కింపులో బంగారు గొలుసు మాయమై చెత్తబుట్టలో దొరికిన దానిపై ఎఈఓ గంగ శ్రీనివాస్ పై అనుమానంతో విచారణ జరిపించవలసిందిగా కొమురవెల్లి పోలీస్ స్టేషన్లో మల్లికార్జున స్వామి ఆలయ ఈవో బాలాజీ వినతి పత్రం ఇచ్చారు దీనిపై సిపిఎం పార్టీ కొమరవెల్లి మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ మల్లన్న ఆలయ ఏఈవో గంగా శ్రీనివాస్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆలయంలో ఏఈవోగా విధులు నిర్వహిస్తున్న గంగా శ్రీనివాస్ గతంలో బాసర ఆలయంలో డబ్బులు వాడుకొని అవినీతి కి పాల్పడితే దేవాదాయ శాఖ అధికారులు సస్పెండ్ చేశారని తెలిపారు. పైరవీలు చేసి తిరిగి ఉద్యోగంలో చేరి కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వచ్చాడని ఇక్కడ కూడా ఆలయ కాంట్రాక్టర్ల ను బెదిరిస్తూ కమిషన్లు వసూలు చేస్తున్నాడన్నారు. ఇటీవల సెలవు పెట్టకుండా విహారయాత్రలకు ఇతర రాష్ట్రాలకు వెళ్లి వచ్చిన అనంతరం హాజరు పుస్తకంలో విధులు నిర్వహించినట్లు సంతకాలు చేశాడని తెలిపారు. సాక్షాత్తు ఆలయ ఈవో బాలాజీ ముందే తోటి ఉద్యోగి పై భౌతిక దాడికి పాల్పడ్డాడని, మల్లన్న జాతర సమయంలో వి వీ ఐ పీ పాసులను అమ్ముకొని పట్టుబడ్డాడని తెలిపారు. అతనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. మంగళవారం జరిగిన హుండీ లెక్కింపులో వచ్చిన బంగారు గొలుసు మాయమై చెత్త బుట్టలో దొరికిన సంఘటనలో ఏ ఈ ఓ గంగ శ్రీనివాస్ పాత్ర ఉందంటూ ఆరోపించారు. ఆయన టేబుల్ దగ్గర ఉన్న సమయంలోనే ఈ ఘటన చోటు చేసుకుందని పోలీసులు ఆయనను విచారించాలని డిమాండ్ చేశారు. ఆలయంలో గంగా శ్రీనివాస్ ఇన్ని తప్పులు చేస్తు అవినీతికి పాల్పడుతున్న ఈవో బాలాజీ అతనిపై చర్యలు చేపట్టకుండా సహకరిస్తున్నాడని మండిపడ్డారు. ఇతనిపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కి ఆ శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. వెంటనే ఇతనిపై విచారణ చేపట్టి శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తారి, తాడూరి మల్లేశం, వుల్లంపల్లి సాయిలు, బక్కేల్లి బాలకిషన్, నాయకులు సార్ల యాదయ్య, కరోళ్ల ఎల్లయ్య, శ్రవణాచారి, సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# జమ్మికుంటలో ఘనంగా ఏకాదశి వేడుకలు

**జమ్మికుంట, నేటిధాత్రి:**
ఏకాదశి సందర్భంగా హుజురాబాద్ జూనియర్ సివిల్ జడ్జి సాయి శ్రీ పద్మ జమ్మికుంట వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు జమ్మికుంట మండలంలో బుధవారం తొలి ఏకాదశి వేడుకలు పలు ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకుంటున్నారు. జమ్మికుంట లోని వెంకటేశ్వర ఆలయంలో హుజూరాబాద్ జూనియర్ సివిల్ జడ్జి సాయి శ్రీ పద్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.



ఈరోజు ఏకాదశి కావడం మరియు అంతర్జాతీయ న్యాయవాది దినోత్సవం కావడం వల్ల జడ్జి గారి దర్శనం ప్రత్యేకత చోటు చేసుకుంది

# జమ్మికుంటలో అంగరంగ వైభవంగా బీరప్ప బోనాలు

**జమ్మికుంట :నేటిధాత్రి:**
జమ్మికుంట పట్టణంలోని ఆబాది జమ్మికుంటలో గొల్ల కురుమ కులస్తులు తమ ఆరాధ్య కుల దైవమైన బీరప్ప దేవునికి డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ,మహిళలు నెత్తిన బోనాలను ఎత్తుకొని దేవాలయంలో సమర్పించారు. అనంతరం బీరప్ప దేవాలయ ఆవరణలో కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ గొల్ల కురుమ కులస్తులు కుల పెద్ద మనుషులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ పల్లె నిద్ర కార్యక్రమంలో సిఐ మోహన్,ఎస్సై, శ్రీధర్

**జైపూర్, నేటిధాత్రి:**
రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జైపూర్ మండలం లోని గంగిపల్లి గ్రామంలో పోలీస్ పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా సిఐ మోహన్ మాట్లాడుతూ యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా గంజాయి కి బానిస కావద్దని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్రామస్తులు భూమి సమస్యలు ఏమి ఉన్నా సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. గంజాయి, నకిలీ విత్తనాల కి సంబంధించిన సమాచారం



పోలీస్ వారికి ఇవ్వాలని కోరారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం అభినందించిన గంధం సుమన్

**వనపర్తి నేటిధాత్రి:**
వనపర్తి పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన బండారు శ్రీనివాస్ గౌడ్ ను రాష్ట్ర దళిత రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకల వెంకటేష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు . వనపర్తి వ్యవసాయ మార్కెట్ కు రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని అన్యాయం జరగకుండా తూకాలలో మోసాలు జ రగకుండా గిట్టుబాటు ధర



కల్పించాలని వారు చైర్మన్ ను కోరారు.

# నేడు రైతు వేదిక లో రుణమాఫీ సంబరాలు

**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో 18.07.2024 న మధ్యాహ్నం 3 గంటలకు గౌరవ ముఖ్య మంత్రి వర్యులు గారిచే నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభము మరియు లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారు. చిట్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలి ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చు మరియు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుంది. రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో




♦ లక్ష లోపు రుణాలు మాఫీ ప్రారంభం

రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలు జరుపుకోనున్నారు.
ఇట్టి కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, బ్యాంకు ప్రతినిధులు ,మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు,ప్రజాప్రతినిధులు ఈ సంబరాల్లో పాల్గొంటారు. కావున రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్య లో ఇట్టి కార్యక్రమానికి హాజరుకావాలని మా మనవి.

# కుల మతాలకు అతీతం, మొహరం

- మండలంలో ఘనంగా మొహరం ఉత్సవాలు.
- ఎక్కడ చూసినా అసైదుల నినాదాలతో పీరీల సందడి.
- గుమ్మం ఎదుట, కొత్త దుస్తులు ఎండు కొబ్బరి, వెండి ఆభరణాలతో,హసేన్, హుస్సేన్, లాల్ సాహెబ్, పీరీల కు ముక్కు చెల్లించుకున్న భక్తులు.
- బండ్ల గడి వద్ద,లాల్ షబ్,హస్సేన్ హుసేన్ అలాయి బాలయి,'జంబోరి హైదరి, ఎక్' నారా,దో పంజా" నినాదం తో ముగిసిన మొహారం
- పీరీల చివరి దర్శనం కొరకు" బండ్ల గడి "వద్ద భారీ భక్తజనం.







**మహాదేవపూర్, నేటిధాత్రి:**
మొహర్రం వీరిలో పండుగ గా పిలువడే ఈ పండుగ రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచమంతా కుల మతానికి అతీతంగా జరుపుకుని ఏకైక పండుగ అదే మొహర్రం. ధర్మానికి అహంకారానికి జరిగిన యుద్ధంలో కుటుంబమంతా ప్రాణాలు కోల్పోయి, యుద్ధంలో ఓటమి పాలైన ఆ కుటుంబం నేడు ప్రపంచమంతా వీరులుగా ఇస్లాం వ్యవస్థాపకులుగా పరిగణించబడడం జరుగుతుంది. ఇప్పటికీ ప్రపంచమంతా ప్రవక్త మనుమడులు అయిన హసైన్ హుస్సేన్ లను ఇస్లాం వీరులుగా పరిగణిస్తూ అనేక పండుగలు ఉన్నప్పటికీ మొహర్రం పిరిల పండుగ మాత్రం కుల మతాలకు అతీతంగా సాగడం కూడా ధర్మానికి మానవత్వానికి కులం అనేది లేదని ప్రజల్లో స్పష్టత తీసుకువచ్చేలా పీరీల మొక్కులు స్పష్టమైన సంకేతాలు ఇవ్వడం జరుగుతుంది. అలాంటి మొహరం వేడుకలు ఉమ్మడి మండలంలో బుధవారం రోజు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ప్రసిద్ధిగాంచిన మొహరం పీరీల పండుగ వేడుకలు ఉమ్మడి మండలంలో బుధవారం రోజు ఎంతో భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకోవడం జరిగింది. మొహరం సందర్భంగా మండలంలోని మహదేవ్పూర్, లో హస్సేన్ హుస్సేన్, లాల్ సాబ్ బుడినల్, జోడు మసిర్, కాలేశ్వరం, అన్నారం,పంకేన, సూరారం, పెద్దంపేట్, లింకలగడ్డ, గ్రామాల్లో ప్రత్యేక పీరియలను ముజావర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా గ్రామాల ల్లో "ఆశుర్ ఖాన" పీరీలు ఏర్పాటు చేసే ప్రదేశం వద్ద పండుగ వాతావరణం భక్తుల మొక్కులు తీర్చుకొనుటకు రావడం ఒక సందడి వాతావరణాన్ని కనబరిచింది. గత నాలుగు రోజుల నుండి మండలంలో భారీగా వర్షాలు కురుస్తున్నప్పటికీ కూడా పీరీల దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో రావడం పీరీలపై వారికి ఉన్న భక్తి, కుల మతాలకు అతీతంగా మొహరం మరియు పీడీల పండుగ అని చెప్పడానికి ఒక నిదర్శనం. మొహరం చివరి రోజు బుధవారం రోజున మహాదేవపూర్ మండల కేంద్రంతో పాటు ఉమ్మడి మండలంలోని గ్రామాల్లో ఇక్కడ చూసిన పీరీల డప్పుల సందడి హసైదూల నినాదాలతో ఒక ఆధ్యాత్మిక పండుగ వాతావరణం కనబరిచింది, మండలంలో భారీగా వర్షం కురుస్తున్నప్పటికీ కూడా ముజావర్లు పీరీలను తమ భక్తుల వద్ద వర్షంలో తడుస్తూ వారి దర్శనం ముక్కులను చెల్లించుకునే అవకాశం కల్పించడంతో భక్తులు హర్షిస్తూ ముక్కులను తీర్చుకున్నారు. ప్రత్యేకంగా మహదేవ్పూర్ మండల కేంద్రంలోని ప్రధాన పీరీలు 'హసైన్, హుస్సేన్" లాల్ సాబ్" లకు మొక్కులు అందించుటకు, జిల్లా రాష్ట్ర రాజధాని నుండి ప్రత్యేకంగా కుల మతాలకు అతీతంగా రావడం విశేషం. మొహరం చివరి రోజు ఉదయం నుండే మండల కేంద్రంతో పాటు ఉమ్మడి మండలంలోని గ్రామాల్లో భక్తులందరూ తమ పీరీల మొక్కు చెల్లించుకొనుటకు గుమ్మం ఎదుట, శుద్ధమైన మంచినీరు, ఎండు కొబ్బరి దండలు, కొత్త వస్త్రాలు, ప్రత్యేక ముక్కు చెల్లింపుకొనుటకు వెండి ఆభరణాలు ఏర్పాటు చేసి భక్తులు తమ గుమ్మం ఎదుట పీరీల దర్శనం కొరకు ఎదురుచూస్తూ తమ భక్తులను చెల్లించుకోవడం జరిగింది.
మొహరం చివరి రోజు మండల కేంద్రంలోని
'హసైన్, హుస్సేన్" లాల్ సాబ్, జోడ్ మసిర్, పీరీలు
బండ్ల గడి వద్ద, చేరడం జరిగింది. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో భక్తుల కోరికలను తీర్చుటకు ముక్కులను స్వీకరించిన పీరీలు ప్రత్యేక కార్యక్రమం లో భాగంగా బండ్ల గడి వద్ద ఒక సమూహం చివరి కార్యక్రమం పీరీల ప్రత్యేక అలై బలై కార్యక్రమం తోపాటు మిగిలిన భక్తులు పీరీల ముక్కు చెల్లించుకొనుటకు కొంత సమయాన్ని కేటాయించడంతో, పీరీల చివరి దర్శనం కొరకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పీరీలను దర్శించుకోవడం జరిగింది. బండ్ల గడి వద్ద చివరి దశలో హసైన్, హుస్సేన్" లాల్ సాబ్
అలై బలై చేయడం,ఎక్' నారా,దో పంజా అనే భక్తి నినాదం కొద్దిసేపు పటించిన అనంతరం పీరీల తిరుగు ప్రయాణం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలానికి సంబంధించిన పీరీల నిర్వహకులు ముజావర్లు, పీరీలను ప్రత్యేకంగా అభిమానించే కుల మతానికి అతీతంగా ఉన్న పలువురు యువకులు పెద్దలతో పాటు, పెద్ద మొత్తంలో భక్తులు బండ్ల గడి వద్ద హాజరు కావడం జరిగింది.

# అర్జున్ పట్ల గ్రామంలో అంబరాన్నంటిన మొహర్రం వేడుకలు

- అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టిన పోలీస్ లు
- మొక్కులు చెల్లించుకున్న బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్



**చేర్యాల నేటిధాత్రి:**
మొహర్రం వేడుకలను చేర్యాల మండలంతో పాటు ఉమ్మడి మద్దూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలను బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అర్జున్ పట్ల గ్రామంలో మొహర్రం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించగా ఈ గ్రామానికి ఆనవాయితీగా చివరి రోజు కౌడయపల్లి, ఖానాపురం, బసిరెడ్డిపల్లి, మాసిరెడ్డి పల్లి, మైసంపల్లి, గ్రామాలకు సంబంధించిన పీరీలు,సవారీలు అర్జున్ పట్ల గ్రామానికి వస్తున్నాయి... భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనగా మొహర్రం వేడుకలు అంబరాన్నంటాయి.. బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అలానే మసీద్‌లలో ప్రత్యేకంగా అలంకరించిన పీర్లకు ఆయా గ్రామాల్లో కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గొని పూలు, దట్టీలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. హిందువులు, ముస్లింలు కలిసికట్టుగా పీర్ల ఎదుట డప్పుల చప్పుడులతో ఆడిపాడిన అలయ్ బలయ్ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. తొమ్మిది రోజుల నుంచి పీర్లను నెలకొల్పి పీర్ల సవారీల ఊరేగింపు ముందు డప్పు వాయిద్యాల నడుమ ఊరేగిస్తూ యువకులు, మహిళలు ఆటా, పాటలతో అలరించారు. సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం చేయించిన అనంతరం జలధి కార్యక్రమం చేపట్టారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. మండలంలోని అన్ని గ్రామాలల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సర్కిల్ సీఐ. ఎల్ శ్రీను ,చేర్యాల ఎస్ఐ దామోదర్, మద్దూర్ ఏ ఎస్ఐ జగదీష్ లు చర్యలు తీసుకున్నారు.




# భారతీయుడు -2 నిడివి తగ్గించలేదు..

సాధారణంగా శంకర్ లాంటి క్రేజీ దర్శకుడు రూపొందించిన బాయ్స్, జీన్స్ ,జెంటిల్ మెన్ ,శివాజీ, అపరిచితుడు,రోబో,రోబో 2.ఓ,భారతీయుడు వంటి పలు చిత్రాలు ఘన నీయమైన విజయాలను సాధించాయి. ఆయన చిత్రీకరించే సినిమాలన్నీ మెసేజ్ ఓరియేంటెడ్ గా ఉంటాయి. ఆయన చేసే ప్రతి చిత్రం చాలా వైవిధ్యంగా ఉంటాయి. సినిమా చూసే ప్రేక్షకులకు ఏదో ఒక మెసేజ్ ని ఇస్తారు దర్శకుడు శంకర్. ఇదే విధంగా 28 సంవత్సరాల క్రితం విడుదలైన భారతీయుడు చిత్రంలో కూడా సమాజంలో జరుగుతున్న అవినీతి ,అన్యాయాలను ఎలా అరికట్టాలో తెలియజేశారు. అయితే ఇటీవల విడుదలైన కమల్ హాసన్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో నిర్మించిన భారతీయుడు-2 చిత్రం భారతీయుడు సినిమాకు సీక్వెల్ అన్న విషయం తెలిసిందే. ఈ చిత్రం చూసిన ప్రేక్షకులకు అడుగడుగునా అసంతృప్తినిచ్చింది. ఈ చిత్రం అంచనాలను అందుకోలేక పోగా చాలా పెద్ద డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా చాలా వీక్ టాక్ ను సొంతం చేసుకుంది. తరువాత సినిమా బోర్ గా ఉందని ,సినిమా నిడివి మూడు గంటలు మైనస్ అని చెప్పడంతో.. నిర్మాతలు సినిమా నిడివిని 20 నిమిషాలు తగ్గించమని చెప్పారు. అయితే తీరా చూస్తే సినిమా మూడు గంటల నిడివి అలాగే ఉంది. థియేటర్లలో అయితే సినిమా సమయంను తగ్గించడానికి శంకర్ ఒప్పుకోలేదు. ఎందుకంటే ఇప్పుడు సినిమా ట్రిమ్ చేయడం వల్ల వచ్చే ప్రయోజనం ఏమీలేదు. సినిమా ఇప్పుడు కట్ చేయడం వలన సినిమా ఫ్లో, స్క్రీన్ ప్లే, దెబ్బతింటుంది అని శంకర్ వాదించారట. నిడివి తగ్గించడానికి అస్సలు ఒప్పుకోలేదు శంకర్, ఒక విధంగా ఆయన చేసింది కరెక్టే అంటున్నారు. ఎందుకంటే ఒక్క సారి సినిమా విడుదలై న తరువాత నిడివి తగ్గించే ప్రయత్నం చేసినా ఆ సినిమాకు ప్రయోజనం ఏమీ ఉండదు. ఒకవేళ ఆ చిత్రాన్ని కట్ చేస్తే ఆ సినిమా ఫెయిల్యూర్ అయినట్టేనని కొంత మంది అభిప్రాయం.





# ట్రిప్‌లో అల్లు అర్జున్-సుకుమార్

టాలీవుడ్‌తోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం పుష్ప ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాంఛైజీ ప్రాజెక్టులో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్ పోషిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఆగస్టు 15న విడుదల కావాల్సిన పుష్ప ది రూల్ వాయిదా వేస్తూ.. 2024 డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నట్టు తెలియజేశారు మేకర్స్. ఇదిలా ఉంటే సుకుమార్ హాలీడే ట్రిప్‌లో భాగంగా యూఎస్‌ఏకు వెళ్లాడని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మరి పుష్ప ది రూల్ షూటింగ్ ఎప్పుడా అని వెయిట్ చేస్తున్న మూవీ లవర్స్ కోసం క్రేజీ వార్త బయటకు వచ్చింది. సుకుమార్ ట్రిప్ ముగించుకుని ఇండియాకు తిరిగొచ్చేశాడట. అంతేకాదు యూరప్ ట్రిప్‌లో ఉన్న బన్నీ కూడా మరో రెండు రోజుల్లో హైదరాబాద్‌కు వస్తాడని అప్‌డేట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. తాజా టాక్ ప్రకారం వచ్చే వారం పుష్ప ది రూల్ నయా షెడ్యూల్ షురూ కానుండగా.. సెప్టెంబర్ చివరికల్లా షూట్ పూర్తికానుందని ఇన్‌సైడ్ టాక్. ఇదే నిజమైతే పుష్ప 2 వార్తల కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు శుభవార్తే అని చెప్పాలి. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన కొత్త పోస్టర్‌లో బన్నీ పుష్పరాజ్‌గా కత్తి పట్టుకుని ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి మరోసారి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. ఇప్పటికే మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా విడుదల చేసిన పుష్ప పుష్ప, సూసేకి సాంగ్స్ తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, బెంగాలీ భాషల్లో విడుదలై నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ ట్రెండింగ్‌లో నిలుస్తున్నాయి. పుష్ప ది రూల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## రూ.1000 కోట్లు ప్రభాస్‌కు నార్మల్ కావచ్చు

# నాకు చాలా స్పెషల్



పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన తాజా బ్లాక్ బస్టర్ 'కల్కి' బాక్సాఫీస్ వద్ద తన జైత్రయాత్రను ఇంకా కొనసాగిస్తుంది. తాజాగా ఈ చిత్రం రూ. 1000 కోట్ల క్లబ్‌లో ఎంటర్ అయినట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమా కేవలం 17 రోజుల్లోనే రూ. 1000 కోట్ల మార్క్ టచ్ చేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఇక ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవ్వడం పట్ల ఇప్పటికే ప్రభాస్‌తో పాటు దర్శకుడు నాగ్ అశ్విన్ సోషల్ మీడియా వేదికగా ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. ఇదిలావుంటే ఈ సినిమా ఇంత ఘన విజయం సాధించడంపై బిగ్ బీ అమితాబ్ వీడియో రూపంలో ఆనందం వ్యక్తంచేశారు. 'కల్కి' ఇంతటి ఘన విజయం సాధించడం ఆనందంగా ఉంది. ఈ విజయంలో భాగమైన వారందరికీ ధన్యవాదాలు. ఒక మూవీ రూ. 1000 కోట్లు సాధించడం అనేది ప్రభాస్‌కు సాధరణ విషయం అవ్వవచ్చు. కానీ నాకు ఇదే మొదటిది. రూ. 1000 కోట్ల మూవీలో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది. ఇప్పటివరకు ఈ సినిమాను 4 సార్లు చూశాను. కల్కి నుంచి చాలా నేర్చుకున్నాను.. నాకు కావాల్సిన వాళ్లందరినీ థియేటర్‌కు పిలిపించుకుని మరి సినిమా చూపించాను. చాలా ఆనందంగా ఉంది అంటూ అమితాబ్ చెప్పుకోచ్చాడు.

## కార్తీ సర్దార్ 2 షూట్‌లో స్టంట్‌మ్యాన్ మృతి



కోలీవుడ్ నటుడు కార్తీ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ సర్దార్ 2. మిషన్ కంబోడియా నేపథ్యంలో సాగే సర్దార్ 2 పూజా కార్యక్రమం ఇటీవలే చెన్నైలో జరుగగా.. రెగ్యులర్ షూటింగ్ మొదలైన విషయం తెలిసిందే. యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. స్టంట్ మ్యాన్ ఎజుమలై కీలక యాక్షన్ సన్నివేశాలను షూట్ చేస్తున్న సమయంలో 20 అడుగుల ఎత్తుపై నుంచి కిందపడటంతో ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనలో మరో ఇద్దరికి గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం వెంటనే ఆస్పత్రికి తరలించారు. సమాచారమందుకున్న విరుగంబాక్కమ్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు. స్టంట్ చేస్తున్న సమయంలో భద్రతా పరికరాలు ఉపయోగించనట్టుగా పోలీసులు గుర్తించినట్టు సమాచారం. ఊహించని ఈ ప్రమాదంతో సినిమా షూటింగ్‌ను అర్థాంతరంగా నిలిపేశారు. ఈ చిత్రంలో స్టార్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. సర్దార్ 2ను కథానుగుణంగా కజకిస్తాన్, అజర్‌బైజాన్, జార్జియాలో చిత్రీకరించేలా ప్లాన్ చేయగా.. తాజా ప్రమాదంతో సినిమా షూటింగ్ మళ్లీ ఎప్పుడు మొదలవుతుందనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# తెలివైన పెట్టుబడి!

సినీతారల తళుకులు కెరీర్ పీక్‌లో ఉన్నంత కాలమే! అందుకే తమకంటూ గుర్తింపు సంపాదించుకున్నాక వారి సంపాదనలో కొంత మొత్తాన్ని పెట్టుబడిగా మార్చుకుని భవిష్యత్తుని భద్రంగా మలుచుకునే ప్రయత్నం చేస్తారు. అయితే, ఎంత పెట్టుబడి పెడుతున్నామనే దానికంటే ఎక్కడ ఇన్వెస్ట్ చేస్తున్నామన్నదే ముఖ్యం. భూమిపై పెట్టుబడి ఎప్పటికైనా లాభదాయకమే' అనేది చాలామంది ఆర్థిక నిపుణులు ఇచ్చే సలహా. అదే బాటలో పయనిస్తున్నారు సినీతారలు. బాలీవుడ్, టాలీవుడ్ తేడాలేకుండా చాలామంది నటీనటులు భూములు కొనుగోలు చేస్తూ స్థిరాస్తులను పెంచుకుంటున్నారు. తాజాగా బాలీవుడ్ భామ కృతీ సనన్ కూడా ఈ జాబితాలో చేరిపోయింది. సౌత్ ముంబయిలోనే ఖరీదైన ప్రాంతంగా పేరొందిన ఆలీబాగ్ టౌన్‌లో 2,000 స్క్వేర్ ఫీట్ ప్లాట్ కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. 'అందమైన డెవలప్‌మెంట్ అయిన సోల్ డే ఆలీబాగ్‌లోని ద హౌజ్ ఆఫ్ అభినందన్ లోధాలో నేను కూడా ఒక గర్వమైన, సంతోషకరమైన ల్యాండ్ ఓనర్ అయ్యాను. భూమి కొనడం అనేది చాలా పెద్ద నిర్ణయం. నేను గత కొన్నాళ్లుగా ఆలీబాగ్‌లో ల్యాండ్ కొనాలని ఆలోచిస్తూ ఉన్నాను. ఇన్నాళ్లకు నా కల నెరవేరింది' అంటూ చెప్పుకొచ్చింది ఈ అందాల భామ. ఇటీవల బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ సైతం ఇదే టౌన్‌లో 10,000 చదరపు అడుగుల ప్లాట్ కొనుగోలు చేయడం విశేషం.

# మునుపటికంటే స్ట్రాంగ్ అయ్యా

'కెమెరా ముందు నేను నిల్చున్న చోటే.. ప్రపంచంలో నాకు బాగా ఇష్టమైన చోటు' అంటున్నది అగ్ర కథానాయిక సమంత. వచ్చే నెల నుంచి సామ్ సినిమాలతో బిజీ కానున్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో తనకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు వెల్లడించింది సమంత. 'నేను మునుపటికంటే స్ట్రాంగ్‌గా ఉన్నాను. నా జీవనశైలిని మార్చుకోవడం వల్లే ఈ మార్పు సాధ్యమైంది. మనలోని బలహీనతల్ని ఎలాగైనా అధిగమించాలని అందరం అనుకుంటాం. కానీ చంచలమైన మన మనసు వాటిని అధిగమించనివ్వదు. దానికి కళ్లెం వేయాలంటే ఆధ్యాత్మికతకు మించిన దారిలేదు. గత మూడేళ్లలో ఎదురైన సమస్యలవల్ల మానసికంగా కృంగిపోయిన నన్ను ఆధ్యాత్మిక మార్గమే మనిషిని చేసింది. ఇప్పుడు నేను మానసికంగా కూడా బలంగా ఉన్నా.' అని చెప్పుకొచ్చింది సమంత. తను నటించబోయే కొత్త సినిమా గురించి చెబుతూ 'ఇందులోని పాత్రలో చాలా షేడ్స్ ఉంటాయి. అందుకే ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నా. హార్స్ రైడింగ్, అర్చరీ వంటివి అభ్యసిస్తున్నా. సినీరంగంలో స్త్రీలు ఎలాంటి పాత్రనైనా చేయగలరని నిరూపించడమే నాలక్ష్యం. మూస ధోరణికి స్వస్తిపలికి నటిగా వినూత్న మార్గంలో వెళ్లాలని కోరుకుంటున్నా.' అని తెలిపింది సమంత.

# తెలుగులో మరో సినిమాకు ఓకే చెప్పిందా?

జాన్వీకపూర్ తెలుగు సినిమాలపై ప్రత్యేకమైన దృష్టిపెట్టినట్టుంది. తనకు తమిళంలోనూ అవకాశాలు భారీగా వస్తున్నా.. ఆమె మాత్రం తెలుగు సినిమాలనే ఓకే చేస్తున్నది. ఇప్పటికే ఎన్టీఆర్ 'దేవర-1'లో ఆమె కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. అలాగే రామ్‌చరణ్, బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రంలోనూ ఆమె కథానాయికగా ఎంపికైంది. రెండు దాదాపుగా మూడొందలకోట్ల ప్రాజెక్టులే కావడం గమనార్హం. జాన్వీ తెలుగులో నటిస్తే ఇలాంటి భారీ సినిమాల్లోనే నటిస్తుందని అందరూ అనుకుంటున్న నేపథ్యంలో హీరో నాని సినిమాను కూడా ఆమె ఓకే చేసినట్టు ఫిల్మ్ నగర్‌లో బలంగా వినిపిస్తున్నది. 150కోట్ల బడ్జెట్‌తో 'దసరా'ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నాని నటించనున్న సినిమాలో జాన్వీ కథానాయికగా నటించనుందట. ఈ సినిమాకోసం జాన్వీకి భారీ పారితోషికాన్ని ఆఫర్ చేసినట్టు తెలుస్తున్నది.







# రైతురుణమాఫీపై 20 ఏళ్లు చెప్పుకోవాలి



- రైతుల ఆత్మహత్య నివారణకే హామీల అమలు
- రాహుల్ హామీ ఇస్తే..అమలు అవుతుందన్నదే లక్ష్యం
- మోడీ లాగా హామీలను విస్మరించే ప్రసక్తి లేదు
- దేశమంతా చర్చించుకునేలా రుణమాఫీపై సంబరాలు
- వీడియో కాన్ఫరున్స్ ద్వారా పాల్గొంటానన్న సిఎం రేవంత్
- ప్రజాభవన్ సమావేశంలో సీఎం రేవంత్ ఉద్ఘాటన

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రైతు రుణమాఫీ అమలుకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు కీలక సూచన చేశారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్ల గురించి ఇప్పటికీ చెప్పుకుంటూ ఉన్నామని గుర్తుచేశారు. రేపు రైతు రుణమాఫీ గురించి 20 సంవత్సరాలు చెప్పుకోవాలని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.
రైతులు ఆత్మహత్య చేసుకోవద్దని చెప్పడానికే రూ. 2 లక్షల రుణ మాఫీని అమలు చేస్తున్నామని వివరించారు. గురువారం సాయంత్రం 4 గంటలకు తాను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదికలకు కనెక్ట్ అవుతానని చెప్పారు. రైతు వేదికలో రైతులంతా సమావేశం కావాలని, ఇది రాహుల్ గాంధీ చెప్పారని చెప్పండని కాంగ్రెస్ కేడర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని చెప్పారు. తన జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అని అన్నారు. గురువారం సాయంత్రం 4గంటలకు రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు మాఫీ చేస్తున్నామని ప్రకటించారు. రూ.7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్తాయని అన్నారు. నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తామని వివరించారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమేనని తెలిపారు. టీపీసీసీ కార్యవర్గ సమావేశం బుధవారం ప్రజా భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, సీతక్క తదితరులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, రాం చంద్రు నాయక్ పాల్గొన్నారు. ప్రభుత్వం రేపు(గురువారం) రుణమాఫీ చేయనున్న నేపథ్యంలో పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చించారు. పీసీసీ చీఫ్ రేవంత్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాకి పలు కీలక విషయాలు వెల్లడించారు.ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని చెప్పామని చెప్పిన దాని కంటే ముందే రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారని గుర్తుచేశారు. రుణమాఫీ చేస్తామని చెబితే ఇది అసాధ్యమని చాలామంది అన్నారని చెప్పారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని సాధ్యమని నిరూపించామని అన్నారు. నేటి సాయంత్రం రైతుల ఖాతాలో డబ్బులు పడతాయని తెలిపారు. 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షను ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నెరవేర్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పితే చట్టమేనని ఉద్ఘాటించారు. సోనియా గాంధీ కుటుంబం గౌరవం కాపాడాలని అన్నారు. దేశానికి ఆదర్శ పాలన మనం ఎందుకు చేయకూడదని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ లోపల మరో లక్ష వేస్తామని ప్రకటించారు. వ్యవసాయం దండగ కాదు పండుగ అని వివరించారు. రైతులకు రుణమాఫీ చేయడం తన జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. రేపటి రాజకీయ భవిష్యత్తు రుణమాఫీతో ముడిపడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పాస్ పుస్తకం ఉన్న అందరికీ రైతు రుణ మాఫీ అవుతుందని స్పష్టం చేశారు. మాల్యా, నీరవ్ మోదీ లాంటి వారు వేల కోట్ల అప్పుల ఉన్న ఏం చేయలేరని రైతులను మాత్రమే ఇబ్బందులు పెడతారని అన్నారు. రుణమాఫీపై గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ప్రచారం చేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ఓట్లు అడగడానికి గ్రామాలకు వెళ్లామని. ఇప్పుడు రుణ మాఫీ చేశామని గ్రామాల్లో చెప్పాలని అన్నారు. రుణమాఫీపై జాతీయ స్థాయిలో ప్రచారం చేయాలని అన్నారు. పార్లమెంటు సభ్యులు రుణమాఫీపై నేషనల్ మీడియాలో చెప్పాలన్నారు. భారత దేశంలో ఇంతవరకూ ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని పని తెలంగాణ ప్రభుత్వం చేసిందని ఉద్ఘటించారు. రుణమాఫీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీ కాదని, ఇది రాహుల్ గాంధీ హామీ అని వివరించారు. దివంగత సీఎం రాజశేఖరరెడ్డి ఉచిత కరెంట్, ఆరోగ్యం శ్రీ ఇందిరమ్మ ఇళ్ల గురించి ఇప్పటికే చెప్పుకుంటున్నామని తెలిపారు. రేపు రైతు బంధు గురించి 20 సంవత్సరాలు చెప్పు కోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## రేషన్ కార్డులు లేని ఆరు లక్షల కుటుంబాలకూ మాఫీ



- ఆగస్టు దాటకుండానే రెండు లక్షల రుణమాఫీ పూర్తి
- ఇచ్చిన హామీ మేరకు ఆగస్ట్ 15 లోగా రుణమాఫీ ప్రక్రియ పూర్తి
- రూపాయి..రూపాయి పోగుచేసి రుణమాఫీ అమలు చేస్తున్నాం
- 7లక్షల కోట్ల అప్పునెత్తిన పెట్టినా... హామీల అమలుకు కృషి
- డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో రైతు రుణ మాఫీపై హాట్ హాట్ గా చర్చ జరుగుతున్న వేళ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. రేషన్ కార్డులు లేని ఆరు లక్షల మంది రైతు కుటుంబాలకు రుణమాఫీ అందిస్తామని ప్రకటించారు. ఆగస్టు దాటకుండానే రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని చెప్పారు. రుణమాఫీ కార్యక్రమం అమలు చేసేందుకు నిద్రలేని రాత్రులు గడిపామని గుర్తుచేశారు. రూపాయి రూపాయి పోగుచేసి ఈ కార్యక్రమం చేపట్టామని, అన్ని కుటుంబాలకు రుణమాఫీ చేస్తామని భట్టి స్పష్టం చేశారు. ఎవరిని వదలం అని రైతులకు డిప్యూటీ సీఎం భట్టి భరోసా కల్పించారు. ప్రజాభవన్ లో కాంగ్రెస్ కీలక నాయకులు సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రతి పోలింగ్ బూత్, ప్రతి ఓటర్ దగ్గరకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తల ఎత్తుకొని ఎక్కడ తగ్గకుండా ప్రచారం చేయాలని సూచించారు. మిగులు బడ్జెట్‌తో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీని 25,000 చొప్పున నాలుగు దఫాలుగా పూర్తి చేసిందని గుర్తుచేశారు. ఏడు లక్షల కోట్ల అప్పులతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ రెండు లక్షల రుణమాఫీనీ నెలల వ్యవధిలోనే అమలు చేస్తుందని భట్టి చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. అధికారం లోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఐదు హామీలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. అయితే అనుకున్నంతగా ఈ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రచారం జరగడం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టులోపు 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటిస్తే అంతా ఆశ్చర్యపోయారని, సీఎం సవాల్ ఓట్ల కోసమే.. ఎన్నికల సవాల్ అనుకున్నారని చెప్పారు. కానీ.. అందరి అంచనాలు తలకిందులు చేస్తూ రూపాయి రూపాయి పోగుచేసి రుణమాఫీని అమలు చేయబోతున్నామని తెలిపారు. కాంగ్రెస్ నేతలందరికీ పెద్ద ఎత్తున ఉపయోగపడే కార్యక్రమం రుణమాఫీ అని, చెప్పిన మాట ప్రకారం చేస్తున్నామని ప్రతి గ్రామానికి కాంగ్రెస్ నాయకులు వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని వివరించి రైతులు ప్రజల హృదయాలు గెలవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు, నేతలకు భట్టి సూచించారు. ఆగస్టు నెల దాటకుండానే రూ.2లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ హామీ అమలు కోసం నిద్రలేని రాత్రులు గడిపామని, రూపాయి.. రూపాయి పోగుచేసి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రేషన్‌కార్డులు లేని ఆరు లక్షల మంది రైతు కుటుంబాలకు కూడా రుణమాఫీ అందిస్తామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే హామీలు అమలు చేస్తున్నాం. కానీ, అనుకున్నంత ప్రచారం క్షేత్రస్థాయిలో జరగట్లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని వివరిస్తూ రైతులు, ప్రజల హృదయాలు గెలవాలి అని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

## రైతుకు అండగా నిలవాలనే రుణమాఫీ



- వ్యవసాయం బలోపేతం చేసేందుకే నిర్ణయం
- రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రైతు దేశానికి వెన్నెముక అని.. ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ధృడ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థిక సహకారం అందజేస్తున్నామని రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణలో వ్యవసాయం మరింత లాభసాటిగా మారాలి. అంతిమంగా రైతు సోదరులు ఆర్థికంగా బలపడడానికి రైతాంగానికి ఎల్లవేళలా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అందు కే రైతులకు రుణమాఫీ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 60 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నదని చెప్పారు. వ్యవసాయ రంగం బాగుంటేనే రాష్ట్ర ప్రజలు రాష్ట్ర బాగుంటుంది, వ్యవసాయ రంగం అభివృద్ధికి మించిన ప్రాధాన్యత ఈ ప్రభుత్వానికి మరొకటి లేదు. భవిష్యత్తులో వ్యవసాయాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. రాబోయే కాలంలో ప్రభుత్వం రైతులకు మరింత అండగా నిలుస్తుంది. రైతును రాజు చేయాలన్నది ప్రభుత్వ అంతిమ లక్ష్యం. ఈ లక్ష్యం చేరుకోవడానికి పంట రుణ మాఫీ పథకం ద్వారా రైతన్నలకు మంచి ప్రారంభం లభించిందన్నారు. జూలై 18వ తేదీన లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తున్నామని, ఆ రోజు సాయంత్రం వరకు రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామని పేర్కొన్నారు.

## గందరగోళంగా రుణమాఫీ గైడ్‌లైన్స్

మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




**హైదరాబాద్,నేటిధాత్రి:**
రుణమాఫీపై గైడ్‌లైన్స్ గందరగోళంగా ఉన్నాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీకి ఇన్ని ఆంక్షలు ఎందుకు పెట్టారని నిలదీశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఒకే విడతలో రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. రైతులందరికీ అందరికీ ఒకే విడతలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీపై రేవంత్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదని నిరంజన్ రెడ్డి అన్నారు. కరోనా విపత్తులోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.29వేల కోట్ల రుణాలు మాఫీ చేసిందన్నారు. ఏదో కొంతమందికి రుణమాఫీ చేసి సంబరాలు చేసేందుకు సిద్ధపడకండి అని హితవు పలికారు. పట్టాదారు పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరి బ్యాంక్ అకౌంట్‌లో రుణమాఫీ డబ్బులు వేయాలని.. లేకపోతే రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ మోసం చేసినట్లే అని అన్నారు. పాస్‌బుక్ ప్రామాణికం అయినప్పుడు రైతు భరోసా ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఆంక్షలను చెప్పలేదని, మేనిఫెస్టోలో పెట్టలేదని నిరంజన్ రెడ్డి అన్నారు. ఆంక్షలు లేకుండా అందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## వేగంగా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాల వేగవంతానికి నీటిపారుదల శాఖ రూట్ మ్యాప్ తయారు చేశామని ఆ శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల మహబూబ్‌నగర్ పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు 2025 డిసెంబర్ నాటికి ఆ జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు ఆయన వెల్లడించారు. పాలమూరు, రంగారెడ్డితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్‌ల పురోగతితోపాటు నిర్మించాల్సిన ప్రాజెక్టులపై జలసౌధలో నీటిపారుదల అధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. నీటి పారుదల శాఖా కార్యదర్శి రాహుల్ బొజ్జతోపాటు పలువురు అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. కృష్ణా బేసిన్ పరిధిలోని పాలమూరు–, రంగారెడ్డి ప్రాజెక్ట్ తో పాటు మహబూబ్నగర్ జిల్లాలోని కోయిల్ సాగర్, ఆర్ బి ఎల్ ఐ యస్, జే. ఎన్.ఎల్.ఐ .యస్,డిండి ఎల్ ఐ యస్,ఏ.యం.ఆర్ యస్ ఎల్ బి సి, నె÷–టటెంపాడు, భీమా, కల్వకుర్తి ఎల్ ఐ సి పాజెక్టులు. గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, నిల్వాయి ప్రాజెక్ట్, పాలెం వాగు, మత్తడి వాగు, యస్.ఆర్ యస్.పి ఫేస్2, చనాకా కోరాట, లోయర్ పెన్ గంగా, దేవాదుల, మోదీ కుంటవాగు, యస్.వై.పి, జే సి ఆర్ డి ఎల్ ఐ యస్, సీతారామ ఎల్ ఐ యస్ లపై సమగ్రమైన సమీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రాజెక్ట్ లతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, మోదీకుంట,లోయర్ పెన్ గంగా, చనాక కోరాట, శ్రీపాద ఎల్లంపల్లి, జే సి ఆర్ డి ఎల్ యస్ తదితరాలు పూర్తి చేసేందుకు రూ.8వేల కోట్ల పై చిలుకు అవుతుందన్న అంచనాకు అధికారులు వచ్చారన్నారు. అయితే అదే సమయంలో 2025 డిసెంబర్ నెలాఖరికి పూర్తి చేయాలన్న నిర్దేశిత లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించుకున్న తాము నీటి పారుదల శాఖకు అదనంగా మరో 11 వేల కోట్ల బ్జడెట్ ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆర్థిక శాఖకు పంపాలని నిర్ణయించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ లో రూ.28,000 కోట్లు నీటి పారుదల శాఖాకు కేటాయించగా అందులో గత ప్రభుత్వం ప్రాజెక్ట్ ల నిర్మాణాల పేరుతో చేసిన అప్పులకు కడుతున్న వడ్డీయే రూ.18,000 కోట్లు అని మరో రెండు వేల కోట్లు జీత భత్యాలకే ఖర్చు అవుతున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. అందుకే అదనపు బడ్జెట్ ను సమీకరించుకుని సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఆరు లక్షల పై చిలుకు ఎకరాలు సేద్యంలోకి తేవాలన్న లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. అందులో భాగంగా ప్రాధాన్యత క్రమంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను ఏ,బి,సి కేటగిరీలుగా విభజించామన్నారు. ఇప్పటికే పూర్తి కావొచ్చిన వాటిని ఏ కేటగిరీలో, ఆ తరువాత బి, ఆ తరువాత సి లుగా విభజించడం జరిగిందన్నారు.
ఏ కేటగిరీలో 240.66 కోట్లతో 47,882 ఏకరాల ఆయకట్టును సేద్యం లోకి తీసుకొస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదే విదంగా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులుగా నిర్మితమౌతున్న ప్రాజెక్టులకు సుమారు 7,500 కోట్ల పై చిలుకు అంచనా వ్యయంతో 5,84,770 ఎకరాల ఆయకట్టు భూమిని సేద్యం లోకి తీసుక రానున్నట్లు ఆయన చెప్పారు. అదే విదంగా నిర్మల్ జిల్లా సదర మాట్ ప్రాజెక్టు ను ఈ నేల చివరి నాటికి,ఖమ్మం జిల్లాలో సీతారాం ప్రాజెక్ట్ ను ఆగస్టు 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## తిరుమలపై ప్రత్యేక దృష్టి



- పవిత్రతను కాపాడేలా చర్యలు
- సమర్థులైన అధికారుల నియామకం
- త్వరలోనే పాలకమండలి కోసం కసరత్తు

**తిరుమల,నేటిధాత్రి:**
తిరుమల పవిత్రతను కాపాడుతూ..భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా టీటీడీ ప్రక్షాళన దిశగాచంద్రబాబు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో తిరుమల ఆలయ ప్రతిష్ఠ మంటగలిపారని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అధికారులను మార్చివేస్తోంది. ఇప్పటికే ఈవోగా శ్యామలారావును నియమించగా.. ఇప్పుడు జేఈవోగా వెంకయ్య చౌదరిని నియమించింది. ఒక టిటిడి ఛైర్మన్‌తో పాటు, పాలకమండలిని నియమించాల్సి ఉంది. పూర్తి ఆధ్యాత్మికతతో పాటు, అభివృద్ధికి సహకరించే వారిక ఇస్థానం కల్పించే అవకాశం ఉంది. తిరుమల తిరుపతి దేవస్థానములను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసే దిశగా సీఎం చంద్రబాబు నడుం బిగించారు. వైసీపీ పాలనలో అవినీతి, అక్రమాలకు కేంద్రంగా టిటీడీని మార్చేశారని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం...ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తోంది. అందుకే ఎలాంటి రాజకీయాలతో సంబంధం లేని సీనియర్, సిన్సియర్ అధికారులకు కీలక పదవుల్లో పోస్టింగ్ ఇస్తోంది. తిరుమలకు గత వైభవం తీసుకుని రావడంతోపాటు..కేవలం ఆధ్యాత్మిక వాతావరణం తప్ప ఎలాంటి రాజకీయాలకు తావులేకుండా తిరుమల కొండలకు పూర్వస్థితిని తీసుకురావాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఈవో ధర్మారెడ్డిని తొలగించింది. ఆయన స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి శ్యామలారావును నియమించింది. ఆయన్ను కేంద్ర సర్వీసుల నుంచి డిప్యూటేషన్‌పై రాష్ట్రానికి రప్పించి కీలకమైన పదవిని కట్టబెట్టింది. గతంలోనూ ఆయన తిరుమల ఈవోగా పనిచేసిన అనుభవం ఉంది. ఇప్పుడు మరో కీలకమైన జేఈవో పోస్టులో సైతం చిరుమామిళ్ల వెంకయ్య చౌదరిని నియమించారు. ఈయన కూడా కేంద్రం నుంచి డిప్యూటేషన్‌పై తీసుకొచ్చారు. చిరుమామిళ్ల వెంకయ్య చౌదరి మంచి సమర్థవంతమైన అధికారిగా పేరుంది. ప్రస్తుతం కేంద్ర,ఆర్థిక మంత్రిత్వశాఖ పరిధిలోని కస్టమ్స్ కమిషనరేట్ పరిధిలోని విజయవాడశాఖ కమిషనర్‌గా ఆయన పనిచేస్తున్నారు. ఆయన్ను డిప్యూటేషన్ పై ఏపీకి పంపాలన్న రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తిని కేంద్రం అంగీకరించింది. డిప్యూటేషన్‌పై మూడేళ్లపాటు పంపేందుకు అంగీకరించింది. దీంతో ఆయన్న తితిదే జేఈవోగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గతంలో ఆయనకు ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్‌గా ఎండీగా పనిచేసిన అనుభం ఉంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగానే తిరుమల ప్రక్షాళన దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు. ఈవోగా శ్యామలారావు బాధ్యతలు చేపట్టిన వెంటనే దళారుల ఆగడాల ఆటకట్టించారు. విజిలెన్స్ విభాగాన్ని బలోపేతం చేశారు. ఎక్కడికక్కడ దాడులు చేసి దళారులు పారిపోయేలా చేశారు. భక్తులను దోచుకుంటున్న ఉద్యోగులను హెచ్చరించారు. వ్యాపారులను అదుపు చేయడంతోపాటు...సామాన్య భక్తులు స్వామివారిని దర్శించుకునేలా మార్పులు, చేర్పులు చేపట్టారు. కాలినడక భక్తులకు సర్వదర్శనం టోకెన్లు జారీ చేయడంతో పాటు...వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు అన్నీ తెరిపించి భక్తులు వేచి ఉండేలా ఏర్పాట్లు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో క్యూ కాంప్లెక్స్‌లో భక్తులు వేచి ఉంచితే వారికి ప్రసాదం, పాలు, టీ వంటి అదనపు సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుందని....ఉచిత దర్శనం భక్తులను గంటల తరబడి కిలోమీటర్ల పొడవునా క్యూలైన్లలోనే వేచి ఉంచేలా చేశారు. ఇప్పుడు సర్వదర్శనం భక్తులందరినీ క్యూకాంప్లెక్స్‌లోకి అనుమతిస్తున్నారు. గతంలో మాదిరిగా అక్కడ స్వామివారి ప్రసాదం, చిన్నపిల్లలకు పాలు అందిస్తున్నారు. టిక్కెట్లు జారీ, గదుల కేటాయింపులోనూ పెనుమార్పులు తీసుకురానున్నారు. వేలకోట్ల రూపాయల ఆస్తులు, కోట్లాది మంది హిందూవుల మనోభావాలతో తిరుమల ఆలయం ముడిపడి ఉండటంతో గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలోనే తిరుమల ఈవోగా ఐఏఎస్‌స్థాయి అధికారిని నియమించడం జరిగింది. అయితే వైసీ అధికారంలోకి వచ్చిన తర్వాత ధర్మారెడ్డి కోసం ఆ స్థాయిని మళ్లీ తగ్గించింది. తిరుమలకు ఈవో సహా ఇద్దరు జేఈలు ఉండగా....వారిని తిరుపతికే పరిమితం చేసింది. చంద్రబాబు తిరిగి అధికారం చేపట్టడంతో ఈవోగా మళ్లీ ఐఏఎస్ అధికారినే నియమించారు. జేఈవోగానూ ఐఆర్ఎస్ అధికారిని తీసుకువచ్చారు. వీరిరువురూ తిరుమలలోనే పనిచేయనున్నారు. ఇకపోతే మళ్లీ పూర్వ వైభవం రావాలని భక్తులు కూడా కోరుకుంటున్నారు.

## రైతులకు నష్టం జరిగితే బీఆర్ఎస్ ఊరుకోదు

ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

**మహబూబాబాద్ ,నేటిధాత్రి:**
కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో రైతులకు నష్టం జరిగితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ అన్నారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కురవి మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడు తూ.. తెలంగాణ ఉన్నన్ని రోజులు రాష్ట్ర సాధకుడు, మాజీ సీఎం కేసీఆర్ పేరును ప్రజలు మర్చిపోరన్నారు.
ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు రైతుల కష్టాలను సీఎం దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. పార్టీలో చేరి కలపై ఉన్న శ్రద్ధ ప్రజలకు అందించే పాలనపై సీఎం రేవంత్‌రెడ్డికి లేదని దుయ్యబట్టారు. అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టిన కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించే రోజు దగ్గరలోనే ఉందన్నారు. రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి రైతులను తొలగించేందుకు కొర్రీలు పెడుతున్నారన్నారు. ప్రస్తుత నిబంధనలు చూస్తే కనీసం 50 శాతం రైతులకు కూడా రుణమాఫీ కాదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్నారు.
కేసీఆర్‌ను అభాసుపాలు చేయాలనే కుట్ర కోణంతోనే సీఎం రేవంత్‌రెడ్డి కాలం వెల్లదీస్తున్నాడని, సుప్రీం కోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు. అంగన్‌వాడీలకు గుర్తింపు తీసుకువచ్చిందే కేసీఆర్ ప్రభుత్వమన్న విషయాన్ని ఆ శాఖ మంత్రి సీతక్క మర్చిపోవద్దన్నారు. అంగన్‌వాడీలకు రూ. 13 వేల వేతనం తో పాటు పదవీకాలం ముగిస్తే రూ. 2 లక్షలు ఇవ్వాలనే జీవోను తీసుకువచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వ మన్నా రు. ఎన్నికల కోడ్‌తో ఆ జీవో బయటకు రాలేదని, అది కూడా కాంగ్రెస్ చేసినట్లు చెప్పుకోవడం శోచనీయ మన్నారు. అలాగే కేంద్రంలో నరేంద్రమోడీ నేతృత్వంలో నిరంకుశ పాలన కొనసాగుతున్నదన్నారు.

## పార్టీ మారిన వారిని మాజీలు చేసే వవరకు నిద్రపోము



- అవసరమైతే సుప్రీం కోర్టుకు వెళ్లి కొట్లాడుతాం
- రాజశేఖర్ రెడ్డి కూడా టిఆర్ఎస్ ఖాళీ అన్నాడు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**సంగారెడ్డి,నేటిధాత్రి:**
పార్టీ మారిన ఎమ్మెల్యేలను మాజీలు చేసే వరకు నిద్రపోమని బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టుకు వెళతామన్నారు . వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా మా ఎమ్మెల్యేలను గుంజుకున్నడు.. పార్టీ పని అయిపోయింది అన్నరు..అన్నవాళ్లే కాలగర్భంలో కలిసిపోయారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బీఆర్ ఎస్ పార్టీలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఏం తక్కువ చేసినం.. ఎందుకు కాంగ్రెస్ లోకి పోయిండు అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉంటే కష్టాలు వస్తాయని.. భయపడి పార్టీ మారాడు అని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గానికి ఏది అడిగితే అది మంజూరు చేశామన్నారు. నిధుల వరద పారించామన్నారు. మహిపాల్ రెడ్డి పార్టీ మారినా బీఆర్ ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. నియోజకవర్గానికి నేను అండగా ఉంటానన్నారు హరీష్ రావు. ఎమ్మెల్యే పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్ రెడ్డి అన్నారు... ఇప్పుడు మాతరం ఆయనే ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యేలకు కండువాలు కప్పుతున్నారని విమర్శించారు. రుణమాఫీ పై జీవోను వెంటనే మార్చాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. మాటల్లోనే పాస్ బుక్ ప్రకారం అని అంటున్నారు. కానీ జీవోల్లో మాత్రం తెల్ల రేషన్ కార్డు నిబంధన అంటున్నారు. రుణమాఫీలో పీఎం కిసాన్, రేషన్ కార్డు నిబంధనతో ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ అందరికి రుణమాఫీ చేశారని .. ఇప్పుడు కూడా మునపటి పద్దతిలోనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల్లో ఒక్కటి అమలు చేయలేదని హరీష్ రావు ఆరోపిం చారు. ఏడు నెలలుగా కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత బస్సు తప్పా అన్ని తుస్సే అని అన్నారు. హామీలపై త్వరలోనే ప్రజలు ప్రభుత్వంపై తిరగబడతారని అన్నారు. ప్రభుత్వం తప్పులపై పోరాటం చేస్తామన్నారు..

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999